# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను



ప్రజా గొంతుక న్యూస్

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 ఆదివారం 20 అక్టోబర్ 2024

Digital Edition


## రాష్ట్ర హోదాపై క్యాబినెట్ తీర్మానం..

ప్రజా గొంతుక డెస్క్ జమ్మూ కశ్మీర్కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కోరుతూ ఒమర్ అబ్దుల్లా మంత్రివర్గం చేసిన తీర్మానాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదించారు.జమ్మూ కశ్మీర్కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరుతూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మంత్రివర్గం చేసిన తీర్మానాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదించారు. ఈ అంశాన్ని ప్రధానితో పాటు కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు క్యాబినెట్ సమావేశంలో ఓ అంగీకారానికి వచ్చారు. రాష్ట్ర హోదా పునరుద్ధరణకు సంబంధించిన విషయాలపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులతో సమావేశమయ్యేందుకు ముఖ్యమంత్రి త్వరలో దిల్లీ వెళ్లనున్నట్లుగా అధికారులు పేర్కొన్నారు.ఇదిలా ఉండగా.. మొదటి శాసనసభ సమావేశం నవంబర్ 4న జరగనున్నట్లుగా క్యాబినెట్ పేర్కొంది. కొత్తగా ఎన్నికైన అసెంబ్లీ సభ్యులతో ప్రమాణం చేయించేందుకు ముబారిక్ గుల్ను ప్రొటెం స్పీకర్గా నియమించాలని సిఫార్సు చేసింది. శాశ్వత స్పీకర్ ఎన్నికయ్యే వరకూ గుల్ను ప్రొటెం స్పీకర్గా నియమిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు.



## మహారాష్ట్రలో సమాజ్‌వాదీపార్టీ పోటీ

ప్రజా గొంతుక డెస్క్ మహారాష్ట్రలో నవంబర్ 20న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ప్రతిపక్ష 'మహా వికాస్ అఘాడీ' సీట్ల పంపకంలో భాగంగా సమాజ్వాదీ పార్టీకి 12 స్థానాలు ఇవ్వాలని కోరినట్లుగా సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ పేర్కొన్నారు. తమ పార్టీకి బలమున్న కొన్ని స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించామని తెలిపారు. మహారాష్ట్రలోని ధూలే నియోజకవర్గం నుంచి పార్టీ అభ్యర్థిగా ఇర్షాద్ జహాగీర్దార్ను ప్రకటిస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నిక ఫలితాలు రాష్ట్ర భవిష్యత్తును మాత్రమే కాకుండా భవిష్యత్తును కూడా నిర్ణయిస్తాయని ఆయన అన్నారు. ధూలే నగరంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ర్యాలీలో ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ భాజపాపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 63భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో పార్టీలను విభజించి.. అధికారాన్ని దొంగిలించిందని అఖిలేష్ దుయ్యబట్టారు. అసెంబ్లీకి విద్యావంతులైన ఎమ్మెల్యేలను పంపడం ప్రజల బాధ్యత అని పేర్కొన్నారు.భారతీయ జనతా పార్టీ



రాష్ట్రంలో పార్టీలను విభజించి.. అధికారాన్ని దొంగిలించిందని అఖిలేష్ దుయ్యబట్టారు. అసెంబ్లీకి విద్యావంతులైన ఎమ్మెల్యేలను పంపడం ప్రజల బాధ్యత అని పేర్కొన్నారు. "మహారాష్ట్ర ఎన్నికలు దేశ రాజకీయాలను మార్చగలవు. ఇవి చారిత్రకమైనవి. ఎన్నికల ఫలితాల తర్వాత రాష్ట్రంలో భాజపా ప్రభుత్వం ఉండదు. దీంతో దిల్లీలోని కేంద్ర ప్రభుత్వం కూడా కూలిపోతుంది. అన్ని విషయాలకు బుల్డోజర్లను పంపే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదు" అని అఖిలేష్ జోస్యం చెప్పారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాను, దాని మిత్రపక్షాలను ఓడించి.. తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలోని మహాయుతి ప్రభుత్వం ఇక్కడి పరిశ్రమలను గుజరాత్కు తరలిస్తోందని ఆయన ఆరోపించారు.



## చలో సచివాలయం ర్యాలీ ఉద్రిక్తం

ప్రజా గొంతుక డెస్క్ గ్రూప్-1 పరీక్షల నిర్వహణపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర మంత్రి బండి సంజయ్ విద్యార్థులతో కలిసి చేపట్టిన చలో సచివాలయం ర్యాలీ ఉద్రిక్తంగా మారింది. అశోక్ నగర్ నుంచి విద్యార్థులతో కలిసి ర్యాలీగా వచ్చిన బండి సంజయ్ తెలుగుతల్లి ఫ్లైఓవర్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. భారీగా చేరుకున్న పోలీసులు బండి సంజయ్ను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించేందుకు ప్రయత్నించగా.. గ్రూప్-1 అభ్యర్థులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు నిరసనకారులకు మధ్య తోపులాట వాగ్వాదం చోటు చేసుకుంది. భారీగా చేరుకున్న పోలీసులు గ్రూప్-1 అభ్యర్థులు, భాజపా కార్యకర్తలను చెదరగొట్టిన పోలీసులు.. అతి కష్టం మీద బండి సంజయ్ను అక్కడి నుంచి తరలించారు.

## హైడ్రా ఓ అంకుశం...

### హైడ్రా ఆగదు, అక్రమార్కులకు కంటి మీద కునుకు ఉండదు

### హరీష్ రావుకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్



ప్రజా గొంతుక డెస్క్ ఆక్రమణలకు పాల్పడిన బడా బాబులకు హైడ్రా ఓ భూతం, ప్రభుత్వ భూములను, నాలాలు, చెరువులను ఆక్రమించి పెద్ద పెద్ద భవంతులు కట్టినోళ్లపై హైడ్రా ఓ అంకుశం, మదపుటేనుగులను అణచటానికి ఈ హైడ్రా అంకుశంలా పనిచేస్తుంది. కొందరు దీన్ని అడ్డుకోవాలని, రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ను దెబ్బ తీయాలని కుట్ర చేస్తున్నారు" అని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ చార్మినార్ వద్ద శనివారం రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు.రాష్ట్ర ఆర్థిక మూలలను దెబ్బ తీయాలని కొంతమంది కుట్ర చేస్తున్నారని, రియల్ ఎస్టేట్ సంస్థలు భయపడొద్దు.. అండగా ఉంటానని హామీ ఇస్తున్నా అని సీఎం స్పష్టం చేశారు. "మా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. హైడ్రా ఆగదు, అక్రమార్కులకు కంటి మీద కునుకు ఉండదు. హైడ్రా అనగానే హరీశ్, కేటీఆర్ బయటకు వస్తున్నారు. పేదలకు మేలు జరిగితే చూసి ఓర్వలేకపోతున్నారు"అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీలో మగ్గిపోతున్న పేదలకు ఇండ్లు ఇచ్చి, వ్యాపారాలు చేసుకునేందుకు మహిళలకు ఆర్థిక సాయం అందించాం. మేం జనాన్ని గుండెల్లో పెట్టుకుంటుంటే బీఆర్ఎస్ నేతలు గుండెలు బాదుకుంటున్నారని విమర్శించారు.ఈ బిల్లా రంగాలు వచ్చి బుల్డోజర్లకు అడ్డు పడతామంటున్నారు. అక్కడికి ఇక్కడికి కాదు.. జన్వాడ ఫామ్ హౌస్కు పోదాం పదా, గుల్జాపూర్ నాలాను ఆక్రమించి కేటీఆర్ ఫామ్ హౌస్ కట్టలేదా?, ఈ ఫామ్ హౌస్ కు బుల్డోజర్ వస్తుందనే ఇక్కడ వీళ్లు డ్రామాలు ఆడుతున్నారు,హరీశ్.. నీలాంటి చెప్పులు మోసే వారు కాదు.. ఫామ్ హౌస్లో పడుకున్న వాళ్లను రమ్మను నేను వస్తా. అని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. నా ఇంటి ముందుకు వచ్చి చేతులు కట్టుకుని నిలబడ్డ రోజులు మర్చిపోయావా?, ఫామ్ హౌసులు కాపాడుకునేందుకే ఈ బిల్లా రంగాల దొంగ ఏడ్పులు అని నిలదీశారు.మూసీ పునరుజ్జీవనం వేరు%ౌ% హైడ్రా వేరు. మూసీలో హైడ్రా ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదు. ట్రాఫిక్ సమస్య, నాలాల పునరుద్ధరణ, చెరువుల ఆక్రమణలకు అడ్డుకట్ట వేయడానికే హైడ్రాను తీసుకువచ్చాం, బీఆర్ఎస్ వాళ్ల తాపత్రయం అంతా.. వాళ్లఆస్తులుకాపాడుకునేందుకే .. అక్కడికి ఇక్కడికి కాదు%ౌౌ% ఎప్పుడైనా ఫామ్ హౌస్ కు రమ్మని సవాల్ చేశారా? అని రేవంత్ ప్రశ్నించారు. వాళ్ల ఫామ్ హౌస్ల వద్దకు ఎప్పుడు రావాలో హరీశ్ చెప్పాలి. హరీశ్, కేటీఆర్ ఫామ్ హౌస్ ల విషయంపై అఖిలపక్షం పిలుద్దాం.. నిజ నిర్ధారణ కమిటీతో నిజాలు నిగ్గు తేలుద్దాం.. ఆ తరువాత మూసీ దగ్గరకా.. ఇంకెక్కడికైనానా వెళదాం అని సీఎం రేవంత్ సవాళ్లపై సవాళ్లు విసిరారు.

## నారా లోకేష్ ప్రజాదర్బార్

ప్రజా గొంతుక డెస్క్ విశాఖలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రెండో రోజు పర్యటనలో భాగంగా శనివారం ఉదయం జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ప్రజలు తరలివచ్చారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలపై స్వయంగా మంత్రిని కలిసి విన్నవించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి నారా లోకేష్.. వారి నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు.గోడు వినండి.. సమస్యలు పరిష్కరించండి ఎలాంటి ఆధారం లేని తమకు టిడ్కో ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని విజయనగరం జిల్లా బొద్దూరుకు చెందిన వావిలపల్లి హేమలత కోరారు. ఏపీ టూరిజం కార్పొరేషన్లో తనకు ఉద్యోగం కల్పించాలని బొద్దూరుకు చెందిన వావిలపల్లి వేణుగోపాలరావు విజ్ఞప్తి చేశారు. 1998 డీఎస్సీ ఎంటీఎస్ ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలని డీఎస్సీ 1998 టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ బోర్డు ఏర్పాటుచేసి నాయి బ్రాహ్మణులను ఆదుకోవాలని విశాఖకు చెందిన దేవగుప్త రమేష్ కోరారు. మీ- సేవ సీఎస్ సీ సెంటర్ లాగిన్ ఐడీని పునరుద్ధరించాలని కోరారు.



## ఇండియా కూటమి కలిసికట్టుగా పోటీ



ప్రజా గొంతుక డెస్క్ జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి కలిసికట్టుగా పోటీ చేయనున్నట్లు ఆ రాష్ట్ర సీఎం హేమంత్ సోరెన్ ప్రకటించారు. రాష్ట్రంలోని 81 స్థానాల్లో.. కాంగ్రెస్, జేఎంఎం పార్టీలు 70 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అయితే సీట్ల పంపకం విషయంలో ఇప్పుడే పూర్తి వివరాలను వెల్లడించలేమని, తమ కూటమి పార్టీ ఇప్పుడు తమతో లేదని, వాళ్లు మా వద్దకు వచ్చినప్పుడు, పార్టీ సీట్లను ఫైనలైజ్ చేస్తామని సోరెన్ తెలిపారు. మిగితా 11 స్థానాల కోసం.. ఆర్జేడీ, లెఫ్ట్ పార్టీలతోనూ సీట్ల పంపకం విషయంలో చర్చలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. జార?ండ్లో రెండు దశల్లో పోలింగ్ జరగనున్నది. నవంబర్ 13వ తేదీన తొలి దశ, 20వ తేదీన రెండో దశ ఎన్నికలు నిర్వహించనున్నారు. నవంబర్ 23వ తేదీన కౌంటింగ్ ఉంటుంది. గత ఎన్నికల్లో జేఎంఎం 43 స్థానాల్లో, కాంగ్రెస్ 31 స్థానాల్లో పోటీ చేశాయి. ఈసారి జేఎంఎం తమ సీట్ల సంఖ్యను పెంచే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

# రక్తదానం చేసిన యువకులు ప్రశాంత్, కుమారస్వామి

జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్ముదాం శ్రీధర్ పటేల్ ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 19.అక్టోబర్. 24.(కరుణాకర్ )



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో రక్తహీనతతో చికిత్స పొందుతున్న తిప్పాపూర్ గ్రామానికి చెందిన మంద రాజిరెడ్డి కి అత్యవసరంగా రెండు యూనిట్ల ఏబీ పాజిటివ్ రక్తం అవసరం కాగా జంగంపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి ప్రశాంత్ మరియు తిప్పాపూర్ గ్రామానికి చెందిన మంద కుమారస్వామి గార్ల సహకారంతో వారికి కావాల్సిన రెండు యూనిట్ల ఏబి పాజిటివ్ రక్తం ఇచ్చి మానవత్వం చాటారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పేషంట్ కి అత్యవసరంగా ఉన్నప్పుడు మాత్రమే రక్తం ఇచ్చి ప్రాణాలను కాపాడగలరు అని,కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా విష జ్వరాలతో,డెంగ్యూ వ్యాధితో చాలామంది వివిధ వైద్యశాలల్లో చికిత్స పొందుతున్నారని వారికి కావలసిన రక్తకణలను మరియు రక్తాన్ని అందజేయడానికి రక్తదాతలు మానవతా దృక్పథంతో ముందుకు రావాలని సకాలంలో ప్లేట్ లెట్స్ ను అందజేసినప్పుడే ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడం జరుగుతుందన్నారు. రక్తదాతలకు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు లిబోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిప్పాపూర్ గ్రామానికి చెందిన లిమంద రవి పటేల్. బ్లడ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# 60 కోట్ల రూపాయల ప్రతిపాదనలు అందజేత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



నియోజకవర్గ అభివృద్ధి పనులకోసం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గంలో భద్రాచలం నుంచి వెంకటాపురం వరకు ప్రధాన రహదారి వెడల్పు మరియు మరమ్మత్తులకు, ఇతర అభివృద్ధి పనుల గురించి రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని వారి ఛాంబర్ లో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా నియోజకవర్గ పరిస్థితిని నెలకొన్న సమస్యలను పూర్తిగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి వివరించి అభివృద్ధికోసం నిధులు కేటాయించవలసిందిగా వినతి పత్రంతో పాటుగా 60 కోట్ల రూపాయల ప్రతిపాదనలు అందించారు.సానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా సమస్యల పరిష్కారానికి కృషిచేసి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వ సహకారంతో నిధులు కేటాయిస్తామని తెలిపారు.

# టియుఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జినుకల కృష్ణ ముదిరాజ్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర నిర్వహించి యువతను ఉద్యమం వైపు నడిపించినటువంటి ఉద్యమకారులు జినుకుల కృష్ణ ముదిరాజ్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియామకం అయినారు.ఆయన మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ఉద్యమకారుల ఫోరమ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధానకార్యదర్శి గా నన్ను నియమించినందుకు తెలంగాణ ఉద్యమకారునికి దక్కిన గౌరవంగా భావిస్తున్నానని అన్నారు.తెలంగాణా రాష్ట్ర ఉద్యమకారుల ఫోరమ్ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు నన్ను తెలంగాణా ఉద్యమకారుల ఫోరమ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రదాన కార్యదర్శి గా నియమించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగీశెట్టి క్రిష్టఫర్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# బాల్యవివాహాలపైన అశ్రీత ఎన్జిఓ ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమం

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలులి

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



అశ్రీత ఎన్జిఓ కోఆర్డినేటర్ మాదవి రెడ్డి, కోఆర్డినేటర్ పర్వతాలు, దశరథ్ కమ్యూనిటీ సోషల్ వర్కర్, జి రాధికా,ఆధ్వర్యంలో, ఆర్.జి.ఐ పోలీస్ స్టేషన్, పోలీస్ సహకారంతో, బాల్య వివాహాలు బాల కార్మికుల నిర్మూలన కార్యక్రమం శంషాబాద్ లో శనివారం ఉదయం, అంబేద్కర్ చౌరస్తాలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, రంగారెడ్డి జిల్లా భవనం నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు, ప్రభు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నరగిరి, యాదగిరి, తదితరులు పాల్గొనిమాట్లాడారు.ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ. బాల్యవివాహాలు మరియు బాల కార్మికుల నిర్మూలనపై కొన్ని కీలక సూచనలు చేస్తూ, ఈ సమస్యలను పరిష్కరించడానికి సమాజంలో చైతన్యం కలిగించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆయన చేసిన ముఖ్యాంశాలు:1. బాల్యవివాహాలపైన సూచనలు:బాల్యవివాహాల నిషేధం: 2006 చట్టం ప్రకారం 18 ఏళ్లు కంటే తక్కువ వయసు ఉన్న బాలికలు మరియు 21 ఏళ్లు లోపు ఉన్న బాలురు వివాహం చేసుకోవడం నేరమని పర్వతాలు గుర్తు చేశారు.దుష్ప్రభావాలు: బాల్యవివాహాలు పిల్లల ఆర్థిక, సామాజిక, మరియు ఆరోగ్య పరిస్థితులను దెబ్బతీస్తాయని స్పష్టం చేశారు.అవగాహన కార్యక్రమాలు: గ్రామీణ మరియు పల్లె ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి, ప్రజల్లో చైతన్యం పెంచాలన్నారు.విద్య ప్రాధాన్యత: బాలికలు విద్య ద్వారా తమ భవిష్యత్తు మెరుగుపరచుకోవాలన్నారు. పెళ్లికి బదులు పిల్లల ఆరోగ్య సంరక్షణ మరియు విద్యను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు.2. బాల కార్మికులపై సూచనలు:బాల కార్మిక నిషేధం: 1986 చట్టం ప్రకారం 14 సంవత్సరాల లోపు పిల్లలు శారీరక శ్రమలో పాల్గొనడం నిషేధమని పర్వతాలు గుర్తుచేశారు.విద్య మరియు ఉపాధి శిక్షణ: బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి విద్యకు ప్రాధాన్యం ఇవ్వడం అత్యవసరమని అన్నారు. అలాగే, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఉపాధి శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా పిల్లలకు మంచి భవిష్యత్తు అవకాశాలు కల్పించాలని సూచించారు.కఠిన చట్టాల అమలు: చట్ట ఉల్లంఘనకారులపై కఠిన శిక్షలు విధించి, బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా అరికట్టాలని పిలుపునిచ్చారు.ఈ విధంగా, పర్వతాలు బాల్యవివాహాలు మరియు బాల కార్మిక వ్యవస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని, సమాజంలో ఈ సమస్యలపై అవగాహన పెంపొందించాలని కోరారు.

# సిఎస్ఆర్ నిధులు స్థానిక అభివృద్ధికి కేటాయించండి

## జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతిని కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్

ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 19



పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని పరిశ్రమల నుండి కేటాయించబడిన సి ఎస్ ఆర్ నిధులను స్థానిక గ్రామాలు పట్టణాల అభివృద్ధికి కేటాయించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతిని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు గురువారం సంగారెడ్డి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వల్లూరి క్రాంతితో ఎమ్మెల్యే జిఎంఆర్ కలిసి పలు అంశాలపై విజ్ఞాపన పత్రం అందించారు ప్రధానంగా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని జిన్నారం గుమ్మడిదల పటాన్చెరు మండలాల పరిధిలో గల వందలాది పరిశ్రమలు తమ లాభాల్లో కొంత భాగాన్ని కార్పొరేట్ సామాజిక బాధ్యత సి ఎస్ ఆర్ కి కేటాయించి గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులకు సహకారం అందిస్తున్నారని తెలిపారు ఈ నిధులను స్థానిక అభివృద్ధికి కాకుండా జిల్లాలోని ఇతర ప్రాంతాలకు కేటాయించడం మూలంగా పరిశ్రమలకు భూములు అందించి కాలుష్యం మూలంగా ఇబ్బంది పడుతున్న స్థానిక గ్రామాల ప్రజలు అభివృద్ధికి దూరం అవుతున్నారని తెలిపారు ఈ నేపథ్యంలో పరిశ్రమలు నెలకొల్పిన గ్రామాల పరిధిలోనే సిఎస్ఆర్ నిధులు ఖర్చు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టి బిల్లులు రాక తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు నూతన పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతోందని తెలిపారు పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు ఇందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు

# కారుణ్యం పేరుతో కాఠిన్యం - మెడికల్ దందాతో వెయ్యికోట్ల స్కాం పాల్పడ్డ గత ప్రభుత్వం

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా




రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ ఆవరణలో హెచ్ఎంఎస్ సెంట్రల్ ప్రెసిడెంట్ పార్వతి రాజిరెడ్డి ఏరియా వైస్ ప్రెసిడెంట్ జై శ్రీనివాస్ . మాట్లాడుతూతెలంగాణ తెచ్చినమనే నెపంతో గతప్రభుత్వం సింగరేణిలో విధ్వంసం సృష్టించిందని టి.ఆర్.ఎస్. ప్రభుత్వం గడచిన పదేండ్లలో ఒక్క కొత్తగనిని తీసుకరాలేదు కానీ మూసివేసిన గనులను లెక్కేలేదు.27వేలకోట్ల బకాయిలు టి.ఆర్.ఎస్. హయాంలోనే జరిగింది.కారుణ్య నియామకాల పేరుతో దోపిడీకి తెరలేపింది.10 సంవత్సరాలు గుర్తింపు సంఘంగా17 వేల మంది మెడికల్ అన్ ఫిట్లలో ఒక్కొక్కరి దగ్గర మినిమం 6 లక్షల నుండి 8 లక్షల రూపాయల వరకు 1000 కోట్ల స్కాంకు పాల్పడింది గత ప్రభుత్వ హయాంలోనేనిజంగా జబ్బులబారిన పడిన కార్మికుడు ఫిట్ అయితండు ఏరోగం లేకున్నా ఆరు నుండి ఎనిమిదిలక్షలు లంచం ఇచ్చిన వాల్లు అన్ ఫిట్ అయితరు ఇగో ఇదీ సింగరేణిలో వారు చేసిన అభివృద్ధి.17,000 మంది కార్మికులు ఒక్కొక్కరు 6 నుండి 8లక్షలిచ్చి దాదాపు 1000 కోట్లు మంచినీల్లలా కార్మికుల చెమటరక్తాన్ని జలగల్లా పీల్చుకున్నారు.గతప్రభుత్వం మెడికల్ దందాలో 1000 కోట్ల స్కామ్ కు పాల్పడ్డారని ఇప్పుడు సింగరేణిలో పనిచేస్తున్న 40,000 మంది కార్మికులందరికీ తెలుసు. ఇంకా మీ కల్లబొల్లి కబుర్లు నమ్మి మోసపోయే పరిస్థితిలో కార్మికులు లేరు. కార్మికులకు మేల్ చేయమంటే గత గుర్తింపు నాయకులు అవినీతితో మాల్స్ , ఫంక్షన్ హాల్స్ నిర్మించుకున్నరు.ఇప్పుడు సింగరేణికి మంచిరోజులు వచ్చేలా కనిపిస్తుంది.కార్మికపక్షపాతి , కష్టం, భాద తెలిసిన మనసున్న సి.%డ%ఎం.డి మన కార్మిక పక్షపాతి బలరాం నాయక్ వచ్చాక సింగరేణికి స్వర్ణయుగం వచ్చేందుకు భీజం పడింది. మెడికల్ దందా పై సి.బి.ఐ. ఎంక్వైరీ పెట్టించి అవినీతిపరుల గుండేల్లో రైల్లు పరిగెత్తిస్తున్న బలరాం నాయక్ హెచ్ఎంఎస్ కార్మికుల అందరి తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతుందని వారు తెలిపారు.సి.బి.ఐ. ఎంక్వైరీలో దోషులుగా తేలిన అవినీతిపరుల పేర్లను వెల్లడించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడానికి నిర్ణయం తీసుకున్న సి%డ%ఎం.డి. బలరాంనాయక్ కి హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పార్వతి రాజిరెడ్డి , మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ జే.శ్రీనివాస్ , కేంద్రనాయకులు వెల్దిసుదర్శన్, ఎర్రశ్రీనివాసరెడ్డి , చొప్పరిరామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శిథిలమవుతున్న పురాతన కట్టడాలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 19:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయం వెళ్లే దారిలో ఉన్నటువంటి పురాతన కట్టడమైనటువంటి బురుజు శిథిలావస్థకు చేరి బురుజులో సగభాగం కూలిపోవడం జరిగింది. కావున పురావస్తు శాఖ అధికారులు పురాతన కట్టడాలను, భావితరాల భవిష్యత్తు కోరకై, మరమ్మత్తులు చేసి, సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి, అలనాటి ప్రాచీన కట్టడాలకు పూర్వ వైభవం తేవాలని కోరుకుంటున్న ప్రజలు.

## మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని ని కలిసిన పాశం గోపాల్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జి జగదీశ్వర్ రెడ్డి ని గుర్రంపోడు మండలం పాశం వారి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి వారి నివాసంలో శని వారం మర్యాదపూర్వకంగా కలిశాడు మండలంలో బిఆర్ఎస్ పరిస్థితిని మాజీ మంత్రికి వివరించారు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు



# శబరిమల ఆలయ ప్రధాన పూజారిగా అరుణ్ కుమార్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

కేరళలోని ప్రఖ్యాత శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన పూజారిగా అరుణ్ కుమార్ నంబూద్రి ఎంపిక అయ్యారు. అయ్యప్ప ఆలయానికి 100మీటర్ల దూరంలో కొలువైన మాలికాపురం ఆలయప్రధాన పూజారిగా కొజికోడ్కు చెందిన వాసుదేవన్ నంబూద్రి నియమితులయ్యారు.ఆలయంలో లాటరీ పద్ధతిలో శబరిమల ఆలయానికి చెందిన 40మంది పూజారుల నుంచి ప్రధాన పూజారులను ఎంపిక చేస్తుంటారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో తపస్ ముందుంది.



తపస్ మెదక్ జిల్లా అధ్యక్షులు జిడ్డి ఎల్లం
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 19:

మెదక్ జిల్లా.శివంపేట మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించిన తపస్ నాయకులు. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా అధ్యక్షులు జిడ్డి ఎల్లం మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యల పరిష్కారంలో తపస్ ఎప్పుడు ముందుందని, జీవో 317 గురించి తపస్ ఉద్యమించిందని , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తపస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్వి రామారావు, తపక్ జిల్లా కార్యదర్శి జెట్టి మల్లేష్,తపస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొండల్ రెడ్డి రాజు, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిల్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ది ... కాంట్రాక్టర్లతో పని చేసే బాధ్యత మాది...



ఎమ్మెల్యే పల్లా.. ప్రజా గొంతుక న్యూస్/నర్మేట్ట

మండల కేంద్రంలో ని బొమ్మకూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని (సెర్ఫ్) జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తుండగా పిఎసిఎస్ డైరెక్టర్ అంజయ్య గానుగుపాడు బ్రిడ్జి పరిస్థితి దయానియంగా ఉందని వర్షాల కారణంగా రాకపోకలకు ఇబ్బంది అవుతుందని అన్నారు. వెంటనే స్పందించి, పల్లా గత ప్రభుత్వంలో కొంత జాప్యం జరిగిన మాట వాస్తవమేనని, ఇప్పుడు మీ ప్రభుత్వం కాబట్టి బిల్లులు ఇప్పించే బాధ్యత మీది.. కాంట్రాక్టర్లతో పని చేయించే బాధ్యత మాది అని చెప్పారు. ఈ సందర్భంగా నర్మెట సీఐ అబ్బయ్య, ఎస్సై నైనాల నగేష్, ఇరువర్గాలను సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రవి, డిపిఎం వనిత, ఎంపీడీవో అరవింద్, ఆర్ ఐ సాయిబాబా, ఏఈఓ జగదీష్, సీసీ యాదగిరి, వివో ఏ రోజా, కాంగ్రెస్ బిఆర్ఎస్ మండల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంతక్రియలకు ఆర్థిక సహాయం.



అందించిన శివంపేట మండల పాక్స్ చెర్మన్ వెంకటరామిరెడ్డి.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 19:

మెదక్ జిల్లా.శివంపేట మండలం,పోతులబొగుడ గ్రామానికి చెందిన మందరాజు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మరణించడం జరిగింది.ఈ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఆపద్బాంధవుడు, ప్రజా సేవకుడు, శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి కుటుంబాని పరామర్శించి 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మంద ప్రవీణ్, బిక్షపతి,చాపల దుర్గులు, నాగమయ్య,మైసయ్య, అశోక్,బాలకృష్ణ, మంద బల్ రాజు, మంద సంజీవ్, మంద వేణు, మంద నవీన్,మంద గణేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# అంతక్రియలకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన కేజిఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 19

బొల్లారం మున్సిపల్ గాంధీనగర్ కు చెందిన క్రైస్తవ సోదరుడు అనిల్ వయసు 30 సంవత్సరాలు అనారోగ్యం బాగా లేక చనిపోవడం జరిగింది అతనికి ఇద్దరు కుమార్తెలు అతడు నిరుపేద కావడంతో కాలనీవాసులు బొల్లారం బిజెపి అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డిని ఆ కుటుంబానికి ఏదైనా సాయం చేయమని కోరగా ఆనంద్ కృష్ణారెడ్డి ఆ కుటుంబం దగ్గరికి వచ్చి ఆ తల్లిని ఓదార్చి అంత్యక్రియలకు పదివేల రూపాయలు సాయం చేయడం జరిగింది కాలనీ వాసులు మాట్లాడుతూ సహాయం చేయమని కోరగా వెంటనే వచ్చి సాయం చేసినందుకు మీకు ధన్యవాదాలు సార్ నిజంగా మీరు పేదవాళ్లకు దేవుడిగా మాకు దొరికారు అని కాలనీవాసులు అన్నారు ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ నాకు కులాలతో మతాలతో సంబంధం లేదు పేదవాడికి ఇబ్బంది అంటే నా వంతు సాయం చేయడం నా భాధ్యతగా భావిస్తానని,మా నాన్న ఎప్పుడు చెప్పేవాడు కష్టాల్లో ఉన్నవాళ్లను ఆదుకోవాలని అదే మాట నేను పాటిస్తున్నానని చెప్పారు

# బదిలీపై వెళ్తున్న విద్యుత్ ఉద్యోగులకు సన్మానం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న విద్యుత్ ఉద్యోగులు శనివారం రోజున లైన్ మాన్లు, లైన్ ఇన్స్పెక్టర్లు బదిలీపై వివిధ ప్రాంతాలకు వెళ్లారు.వారిని శనివారం రోజున ఉదయం తంగడపల్లి రోడ్డు లో ఉన్న ఏడి ఆఫీసులో ఏఈ రాజుల సతీష్ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్లిన లైన్మెన్ లను మరియు లైన్ ఇన్స్పెక్టర్లను ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ సప్పిడి వెంకట్ రెడ్డి మరియు సబ్ ఇంజనీర్ అనూష విద్యుత్ సిబ్బంది కనుక సత్తిరెడ్డి కొలను కృష్ణారెడ్డి శ్రీరామ్ రెడ్డి సత్యనారాయణ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండ కాంగ్రెస్ పార్టీ



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో ఉన్న తాళ్లసింగారం గ్రామంలో రెండు వార్డు లో రాజీవ్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో శనివారం రోజు బత్తుల నరసింహా కుటుంబానికి 15,000 రూపాయలు ఇవ్వడం జరిగినది.మరియు కాంగ్రెస్ పార్టీ కుటుంబం సభ్యులకు ఎల్లప్పుడు సహాయ సహకారాలు రాజీవ్ ట్రస్టు ద్వారా ఆదుకోవడం జరుగుతున్నది..ఈ కార్యక్రమంలో రాజీవ్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఖయ్యూం మరియు ఆర్గనైజేషన్ సెక్రటరీ నల్ల నరసింహ.చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొనకొండ బాలయ్య బొంగు లక్ష్మయ్య దోనకొండ నరసింహ సుక్క కృష్ణ సుర్వి మహేష్ దొనకొండ చింటూ తదితరులు పాల్గొన్నారు..

# లక్ష్మీనగర్ లో శిథిలావస్థకు చేరిన ఇండ్లను పరిశీలించిన కౌన్సిలర్లు



ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 19

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డ్ మరియు 15 వ వార్డులలో పూర్తిగా తడిసిన పలు ఇల్లు శిథిలావస్థకు చేరుకున్నాయి ఈ మేరకు శిథిలావస్థకు చేరిన ఇండ్లను కౌన్సిలర్లు సంతోష లక్ష్మారెడ్డి మరియు నీహారిక వరప్రసాద్ రెడ్డి లక్ష్మీనగర్లో స్వయంగా పర్యటించి పరిశీలించారు ఈ సందర్భంగా తక్షణమే శిథిలావస్థలో నివసిస్తున్న ప్రజలను ఖాళీ చేయించి వేరే చోటుకు తరలించి ఆ ఇండ్లను సీజ్ చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు పొంచి ఉన్న ప్రమాదాన్ని తక్షణమే నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక నాయకులు వి వరప్రసాద్ రెడ్డి టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది, స్థానికులు సతీష్ భాస్కర్ రాకేష్ సురేష్ రమేష్ కాలనీవాసులు పాల్గొన్నారు

# నిరుపేదలకు ఆపన్న హస్తం ప్రతి నెలా నిత్యావసర సరుకుల పంపిణీ



అండగా నిలుస్తున్న ఎం డి ఆర్ ఫౌండర్ మాదిరి దేవేందర్ రాజ్
ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 19

ఎం డి ఆర్ ఫౌండేషన్ నిరుపేదలకు అండగా నిలుస్తోంది నెలకు సరిపోయేలా ప్రతి నెలా పేద నిత్యావసరం సరుకులు అందిస్తోంది ఫౌండేషన్ ఛైర్మన్ మాదిరి దేవేందర్ రాజు ఈ నెల నిత్యావసర సరుకుల కిట్ ను పేదలకు అందించారు పూట గడవడానికి ఇబ్బంది పడే అభాగ్యులకు అండగా ఉండేలా ఈ కార్యక్రమం కొనసాగిస్తామని ఆయన వివరించారు పటాన్ చెరు పట్టణంలోని పేదలకు ప్రతి నెలా సరుకులు అందిస్తుండటంతో వారంతా దేవేందర్ రాజు దాతృత్వాన్ని స్థానికులు కొనియాడుతున్నారు ఎం డి ఆర్ ఫౌండేషన్ అభాగ్యులకు పేదలకు వృద్ధులకు వితంతువులకు నిరంతరం సేవ చేస్తూనే అని దేవేందర్ రాజుగారు అన్నారు

# ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావేశం

**ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్**



మధిర మండలం వంగవీడు ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల-తల్లిదండ్రుల సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్రి కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఈ సమావేశంలో వచ్చే సోమవారం నుండి జరిగే ఎస్ ఏ 1 పరీక్షల గురించి, అదే విధంగా పిల్లల యొక్క ఆరోగ్యం గురించి, మధ్యాహ్న భోజనం గురించి పిల్లల పరిశుభ్రత గురించి చర్చించడం జరిగింది. అదేవిధంగా కొత్తగా మన పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయురాలు సిహెచ్ స్నేహిత ని పరిచయం చేయడం జరిగింది. పిల్లలందరినీ సాయంత్రం పూట రెండు గంటలు తప్పనిసరిగా తల్లిదండ్రుల పర్యవేక్షణలో చదివించాలని కోరడం జరిగింది. ఇంకా మన పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు రావాలని వాళ్లను కూడా త్వరలో పంపిస్తారని ఆశిస్తున్నాము. ఈ సమావేశంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ శాంతి ఉపాధ్యాయులు జగన్నాథ రావు శ్రీను స్నేహిత మరియు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల అభివృద్ధి కమిటీలను గ్రామ సభల ద్వారానే ఎంపిక చేయాలి

ఏఐవైఎఫ్ అన్ని రాజకీయ పార్టీలకు కమిటీలు అవకాశం కల్పించాలి

ఏఐవైఎఫ్ వలిగొండ అక్టోబర్ 19 ప్రజా గొంతుక ప్రతినిధి.



వలిగొండ మండలం అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జితేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఏవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్ లు, సంయుక్తంగా మాట్లాడుతూలి జీవో నెంబర్ 33 ఇందిరమ్మ ఇంటి నిర్మాణ కమిటీలు వేయాలని ప్రభుత్వం ప్రకటించింది. కానీ వాటిని గ్రామాలలో కాంగ్రెస్ కమిటీలుగా వేస్తున్నారు... గత ప్రభుత్వాలు కూడా ఇదే పద్ధతిలో కొనసాగినందున పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామసభల ద్వారానే ఇందిరమ్మ ఇంటి నిర్మాణ అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు అన్ని రాజకీయ పార్టీల తోపాటు విద్యావంతులకు కూడా అవకాశం కల్పించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో ప్రత్యేక అధికారులు వెంటనే గ్రామాలను సందర్శించాలి గ్రామాలలో ప్రధానంగా వీధిలైట్లు, అకాల వర్షాల కారణంగా బజార్లు నీటి గుంతల మయమయి దోమలు ఈగలతో గ్రామాలలో ప్రజలకు వైరల్ విష జ్వరాలు వెదజల్లుతున్నాయి వెంటనే బ్లీచింగ్ పౌడర్, దోమల మందు, గడ్డి మందులు పిచికారి చేయించాలి ప్రధానంగా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించడం లేదు ప్రజా సమస్యలు గాలికి వదిలేసినట్లు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వీటన్నిటిని యుద్ధ ప్రాతిపదికన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జర్నలిస్ట్ సుదర్శన్ పై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూరు మండల కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కార్యాలయంలో టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు లో జర్నలిస్ట్ నిట్ట సుదర్శన్ పై జరిగిన దాడిని టీ జే యూ మండల కమిటీ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండించారు . జర్నలిస్ట్ సుదర్శన్ పై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు . జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తేవాలని వారిని కోరారు . ఈ కార్యక్రమంలో టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , టీ జే యూ మండల కార్యదర్శి పొన్నగాని సతీష్ గౌడ్ , టీ జే యూ మండల మహిళా కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్ , టీ జే యూ మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో సీఐ కి సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూరు( ఎం)



ఆత్మకూరు మండల కేంద్రం లోని శివాజీ యువజన మండలి సభ్యులు ఆత్మకూరు సీఐ సోలోమన్. రాజ్ ను శివాజీ యువజన మండలి అధ్యక్షులు కోరే. మల్లేశం సన్మానించడం జరిగింది. సీఐ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలి అలాగే స్వచ్ఛంధ కార్యక్రమాలు చెయ్యాలి . ముఖ్యంగా మత్తు ప్రదార్థాలకు దూరంగా ఉండాలి. ముందు తరాలకు బంగారు బాట వెయ్యాలి అని యువత తలుచుకుంటే ఏదైనా సాధిస్తారు అని సలహాలు సూచనలు చెయ్యడం జరిగింది . ఈ కార్యక్రమములో ప్రధాన కార్యదర్శి మజ్జిగ. నరేష్ సభ్యులు దీగోజు శ్రీనివాస్ చారి, రాగటి. సత్యనారాయణ, బండ .శివాజీ, మురరిశెట్టి. సందీప్, మల్గ .క్రాంతి, పంజాల రాజు, తొండల .అనిల్, లోడి. మహేష్ ,లోడీ ప్రదీప్, లోడి. మణికంఠ, ఉగ్గే. ప్రమోద్ పలువురు యువజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

# స్నేహం ప్రాణం ఉన్నంత వరకే కాదు పోయాక కూడా

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో సూత్రపు మహేష్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందగా దశ దిన కర్మ కు హాజరైన 2008-2009 బ్యాచ్ 10 వ తరగతి స్నేహితులు 55 వేల రూపాయలను వారి స్నేహితుడి ఇద్దరు కూతుళ్ళ పేర్ల మీద సూత్రపు శ్రీవల్లి, సూత్రపు శ్రీ వేణి పేర్ల మీద ఎస్ బి ఐ నెక్కొండ బ్యాంక్ లో ఫిక్సిడ్ డిపాజిట్ చేసి బాండ్ ను వారికి అందజేశారు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాడ సానుభూతి తెలిపారుమా స్నేహితుని కుటుంబానికి అన్ని రకాలుగా అండ దండగా నిలుస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు మా స్నేహితుడు భౌతికంగా లేకపోయినా ఎల్లప్పుడు మా మనసులో పదిలంగా ఉంటాడని చివరిదాకా మరిచిపోమని తెలిపారుఈ కార్యక్రమంలో స్నేహితులు సలిం పాషా, రామారపు రాము, కనకం రాజేష్,బి శ్వేతా,ఎస్ డి త్రైసిన్, జి రాజు, షేక్ సపీర్,బి మహేష్,ఎల్ రమేష్,రాపాక విజయ్,బి సురేష్,రవికుమార్, సి హెచ్ సందీప్,వెంకటేష్,సి హెచ్ నరేష్,బి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థాయి నుండి రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిపించాలి. జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్.

**ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. (కరుణాకర్ )అక్టోబర్. 19.24.**



పాఠశాల స్థాయి నుండే రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలపై అవగాహన కల్పించికోవాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో ఐడిఓసి సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీ అంబాసిడర్స్ కు అవగాహన, క్విజ్ పోటీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ , విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ రూల్స్ తెలుసుకోవడంతో పాటు, తోటి విద్యార్థులకు, తల్లిదండ్రులకు, కుటుంబీకులకు, ఇరుగుపొరుగు వారికి తెలియపరుస్తూ అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో రోడ్ సేఫ్టీ అంబాసిడర్స్ లను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని వివిధ 61 పాఠశాలల్లో 122 మంది అంబాసిడర్స్ లను నియమించడం జరిగిందన్నారు. ప్రతీ ఒక్కరికీ డ్రైవింగ్ రూల్స్ తెలియడం వలన ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహించడం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించవచ్చు అన్నారు. జిల్లా ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ, జిల్లాలో 520 గ్రామాలుండగా గత సంవత్సరం సుమారు 500 లకు పైగా ప్రమాదాలు జరిగాయని, ప్రతీ రోజూ ప్రతీ ఒక గ్రామంలో ప్రమాదం జరిగినట్లు అవగతం అవుతున్నదని అన్నారు. జిల్లాలో రెండు జాతీయ రహదారులున్నాయని, ప్రతీ వాహన చొదకుడు అప్రమత్తంగా వాహనాలను నడిపించాలన్నారు. ప్రమాదాలు చేసినవారికి కొత్త చట్టం ప్రకారం 10 సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతా కార్యక్రమాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలో 61 పాఠశాలల్లోని 122 మంది విద్యార్థులను అంబాసిడర్స్ గా నియమించడం జరిగిందని, ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి రాజు, డిఎస్పీ నాగేశ్వర్ రావు, పోలీసు అధికారులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# నేడు కొప్పోలు లో ఉమ్మడి నల్గొండ జిల్లా జూనియర్ ఖో ఖో బాలబాలికల జట్ల ఎంపిక....

ప్రజా గొంతుకు న్యూస్ గుర్రంపోడు



నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం కొప్పోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉమ్మడి నల్గొండ జిల్లా జూనియర్ ఖో ఖో బాలబాలికల జట్ల ఎంపిక ఆదివారం చేస్తున్నట్లు ఉమ్మడి జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి తెలిపారు ఈ ఎంపిక పోటీలలో పాల్గొను క్రీడాకారులు 18 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని,22-11-2006, తర్వాత జన్మించిన వారై ఉండాలన్నారు క్రీడాకారుల ఇండెక్స్: వయస్సు o ఎత్తు o బరువు=250 పాయింట్లు మించి ఉండరాదు అన్నారు జిల్లాలో ఆసక్తి కలిగిన క్రీడాకారులు ,జిల్లా ఖో ఖో సంఘం బాధ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఖో ఖో కోచులు ఎంపికలో పాల్గొనగలరని కోరారు . పాల్గొను క్రీడాకారులు వయసు ధ్రువీకరణ పత్రము మరియు ఆధార్ కార్డు ఒరిజినల్ మరియు జిరాక్స్ కాపీలతో హాజరు కావాలన్నారు ధ్రువ పత్రములు లేనివారిని ఎంపిక చేయబడదన్నారు, ఉమ్మడి జిల్లా జట్టుకి ఎంపికైన క్రీడాకారులు అక్టోబర్ 28 ,29 ,30 తేదీలలో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న 43వ జూనియర్ ఖో ఖో ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్లు: నాతి కృష్ణమూర్తి:9866368843. అయితగోని విజయ్: 9949337099 . నారయ్య: 9542015762. సంప్రదించాలని కోరారు

# రూ.10 నోట్లు కలిగి ఉన్నవారికి శుభవార్త..

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



మోడీ ప్రభుత్వం పెద్ద నోట్ల రద్దు తర్వాత డిజిటల్ లావాదేవీలు పెరిగాయి. జన్ ధన్ యోజన పథకం ద్వారా ప్రతి ఒక్కరికీ ఖాతా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందువల్ల, డబ్బు భౌతిక లావాదేవీలు లేకుండా, వారి ద్వారా లావాదేవీలు డిజిటల్‌గా జరుగుతాయి.ఈ చెల్లింపుల్లో ఎక్కువ భాగం ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం వంటి యాప్‌ల ద్వారానే. ఈ నేపథ్యంలో రూ.10 నోటు చలామణి అవుతోంది. ఏంటీ.. రూ.10 నోటుకు డిజిటల్ పేమెంట్ కు సంబంధం ఏంటి?ప్రస్తుతం మార్కెట్‌లో రూ.10 నోటు చలామణి చాలా తక్కువగా ఉంది. చిరు వ్యాపారి దగ్గర సరుకులు కొని 100 రూపాయల నోటు ఇస్తే చిల్లర తిరిగి ఇవ్వడం కష్టం. గతంలో రూ.1, రూ.2లకు బదులు చాక్లెట్ ఇచ్చేవారు.అయితే ఇంత పెద్ద మొత్తంలో రూ.10కి చాక్లెట్లు ఇవ్వడం కుదరదని.. అందుకే వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాదు.. పెద్ద మొత్తాలు చెల్లించే విషయంలో మాత్రం భిన్నంగా ఉంటుంది. భారీ లావాదేవీలకు డిజిటల్ చెల్లింపులపై పన్ను విధిస్తారనే ఆందోళనలే ఇందుకు కారణం.అందుకే భౌతికంగా చెల్లింపులు జరుగుతున్నాయి. గతంలో కంటే ఇప్పుడు రూ.5, రూ.10 నాణేలు ఎక్కువగా చెలామణి అవుతున్నాయి. ఈ నాణేలతో పాటు రూ.10 నోట్ల చెలామణి భారీగా తగ్గింది. మీరు మార్కెట్‌లో ఏదైనా తక్కువ మొత్తానికి కొనుగోలు చేయాలనుకుంటే, రూ.5కి రెండు,రూ.10కి నాలుగు చెప్పండి. దీంతో వీటి వినియోగం బాగా పెరిగింది.కానీ మార్కెట్ లో రూ.10 నోట్లు దొరకడం లేదు. మార్కెట్‌లో రూ.10 నోట్లు ఎక్కువగా చలామణిలో ఉండటం గమనార్హం.రిజర్వు బ్యాంకు నుంచి రూ. రూ.20, రూ.50, రూ.100 నోట్లు మాత్రమే వస్తున్నాయని, రూ.10 నోట్లు రావడం లేదని.ఈ నోట్లకు కొరత ఉన్న మాట వాస్తవమేనని బ్యాంకు అధికారులు చెబుతున్నారు.

# పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం పైసలు కావాలా బియ్యము కావాలా

ప్రజా గొంతుక ప్రతినిధి// కాల్వ శ్రీరాంపూర్





కాల్వ శ్రీరాంపూర్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పేదవాళ్ల ఆకలి తీర్చేందుకు రేషన్ బియ్యం పథకాన్ని ప్రారంభించి రేషన్ దుకాణాల ద్వారా ప్రతి నెల పంపిణీ చేస్తున్న పల్లెల్లో మాత్రం రేషన్ బియ్యం విచ్చలవిడిగా పక్కదారి పడుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రతినెల బియ్యం కోట వచ్చిందంటే బియ్యం కావాలా పైసలు కావాలా అంటూ పల్లెల్లో విచ్చలవిడిగా ఇటువంటి దందా నడుస్తున్న సంబంధిత అధికారులు మాత్రం ఏమి పట్టనట్లు ఉంటున్నారు అంటే వారికి ఎంతవరకు ముడుపులు ముడుతున్నాయో దీన్నిబట్టి స్పష్టంగా అర్థమవుతుందని ఆయా గ్రామాల ప్రజలు అనుకుంటున్నారు. మారుమూల గ్రామ ప్రాంతాల్లోనైతే రాత్రి వేళల్లో యూరియా సంచులలో చిన్నచిన్న మూటలు కట్టి ఊరు పొలిమేర వద్దకు తీసుకువచ్చి పెద్ద వ్యాన్లో తరలిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇంత మొత్తంలో దందా జరుగుతున్న ఏ ఒక్కనాడు కూడా అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు అంటే వారి ప్రమేయం ఎంతో ఉంది ఆడంలో అతిశయోక్తి లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పల్లెల్లో బియ్యాన్ని పక్కదారి పట్టకుండా చూసి ప్రభుత్వ పథకానికి పంగనామాలు పెట్టకుండా చూడాలని పలువురు కోరుకుంటున్నారు.

# పట్టణంలో మైనర్ బాలిక అదృశ్యం!

**ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్**



హుజురాబాద్ పట్టణంలోని బుడగ జంగాల కాలనీకి చెందిన ఓ మైనర్ బాలిక (16) నిన్నటి నుండి కనిపించకుండా పోయినట్లు ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుల పేర్కొన్నారు. సాయంత్రం కిరాణం షాప్ కు వెళ్లి వస్తానని ఇంట్లో నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదన్నారు. అయితే ఆ యువతిని సమీపంలో నివసించే వ్యక్తి కిడ్నాప్ చేసి తీసుకు వెళ్లినట్లు స్థానికులు ఆరోపించారు. ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న సదరు యువతినీ వ్యక్తి భార్య పిల్లలు ఉండగా మైనర్ బాలికను మాయమాటలు చెప్పి ప్రలోభ పెట్టి కిడ్నాప్ చేసి తీసుకువెళ్లినట్లుగా స్థానికులు ఆరోపిస్తున్నారు. నేటి ఉదయం వరకు కుమార్తె ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన అమే తల్లిదండ్రులు హుజురాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. కనిపించకుండా పోయిన యువతి ఆచూకీ తెలిసినట్లయితే ఆమె తల్లిదండ్రులకు 9618473587 నెంబర్ కి, హుజురాబాద్ సిఐ కి కాల్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రతిరోజు కళాశాలకు హాజరువ్వాలి. జిల్లా కలెక్టర్.

దోమకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజి తల్లితండ్రులు (పేరెంట్స్) మీటింగ్ లో కలెక్టర్ విద్యార్థులకు సూచన.
ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. (కరుణాకర్ )19.అక్టోబర్ 24.




పత్రిక ప్రకటన శనివారం - తేది 19-10-24ప్రతీ రోజు కళాశాలకు హాజరై విద్యాబుద్దులు నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రోజున దోమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెరెంట్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత సంవత్సరం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం రాష్ట్రంలో చివరి స్థానంలో ఉందని అన్నారు. విద్యార్థులు ప్రతీ రోజు కళాశాలకు రావాలని, అటెండెన్స్ ప్రతీ రోజూ ఉండాలని, లెక్షరర్స్ చెప్పిన పాఠాల్ని ఏ రోజు కారోజు అర్థం చేసుకోవాలని, ఏదైనా సమస్యలు ఉంటే కళాశాల ప్రిన్సిపాల్ కు తెలియజేయాలని అన్నారు. తమ పిల్లలు రోజు కళాశాలకు వెళ్తున్నారా లేదా తెలుసుకోవాలని, విద్యార్థులు హాజరుణదీ లేనిది పెరెంట్స్ కు తెలపాలని, అందుకు ప్రతీ విద్యార్థి పెరెంట్స్ సెల్ ఫోన్ కళాశాలలో నమోదు చేయాలని, ఏ విద్యార్థి అయితే కళాశాలకు అబ్సెంట్ అయితే అట్టి విషయాన్ని సంబంధిత పెరెంట్స్ కు తెలపాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. ఆర్టీసి బస్సులు కళాశాల వద్ద ఆపడానికి, వివిధ గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కోసం సమయానుకూలంగా బస్సులను నడిపే విధంగా ఆర్టీసీ అధికారులతో మాట్లాడతానని కలెక్టర్ తెలిపారు. కళాశాలల్లో మంచినీటి సమస్యను పరిశీలిస్తామని తెలిపారు. అంతకు ముందు కళాశాల ప్రిన్సిపాల్ జి. శంకర్ మాట్లాడుతూ, కళాశాలలో 299 మంది విద్యార్థులు చదువుతున్నారని, ప్రతీ రోజూ 100 నుండి 150 మంది పిల్లలు మాత్రమే హాజరవుతున్నారని, లెక్చరర్స్ చెప్పే లెసన్స్ కు తప్పని సరిగా హాజరు అయి, ఉత్తీర్ణత శాతం పెంచాలని అన్నారు. ప్రతీ నెల పెరెంట్స్ సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. పిల్లలు రెగ్యులర్ గా కళాశాలకు వచ్చినప్పటికీ మధ్యాహ్నం భోజన సమయంలో ఇంటికి వెళ్తున్నారని, టిఫిన్ డబ్బా తెచ్చుకోలేదు అని విద్యార్థులు చెప్పడం జరుగుతుందని తెలిపారు. ఇకముందు పిల్లలకు సమయానికి భోజనం ఏర్పాటు చేసి ప్రతీ రోజు కళాశాలకు హాజరయ్యేవిధంగా పెరెంట్స్ సహకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సలాం, తహసీల్దార్ సంజయ్ రావు, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి జ్యోతి, పేరెంట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ/ఎస్టీ ఉప-వర్గీకరణపై సుప్రీంకోర్టు నిర్ణయాన్ని వెంటనే అమలు చేయాలని హర్యానా కేబినెట్ నిర్ణయించింది

**ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 19.అక్టోబర్. 24.**




హర్యానా:-ముఖ్యమంత్రి నయాబ్ సైనీ అధ్యక్షతన శుక్రవారం జరిగిన తొలి సమావేశంలో హర్యానా క్యాబినెట్ షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగల రిజర్వేషన్ల ఉప-వర్గీకరణకు సంబంధించి సుప్రీంకోర్టు నిర్ణయాన్ని అధికారికంగా ఆమోదించి వెంటనే అమలు చేయాలని నిర్ణయించింది.ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ విధానంలో ప్రయోజనాలను న్యాయమైన పంపిణీ చేయాలని పేర్కొంది. ప్రస్తుతం ఎస్సీలకు 15 శాతం, షెడ్యూల్డ్ తెగలకు 7.5 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ఈ నిర్ణయంతో, హర్యానా ఈ 22.5 శాతం రిజర్వేషన్‌లో ఉపాధి మరియు విద్యలో తక్కువ ప్రాతినిధ్యం ఉన్న %ాజ% మరియు %ాు%లలోని ఉప సమూహాలకు నిర్దిష్ట కోటాలను కేటాయించగలదు. ఆగస్టు 1న ఉప వర్గీకరణ ఉంటుందని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.నిశ్చయాత్మక చర్య యొక్క ప్రయోజనాలను అందించడానికి రిజర్వ్ చేయబడిన కేటగిరీ సమూహాలలో అనుమతించబడుతుంది. %జజీ× ఱ.% నేతృత్వంలోని 7 మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం. 2004లో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును చంద్రచూడ్ తోసిపుచ్చారు, ఇది కొన్ని ఉప-కులాలకు ప్రాధాన్యతను నిషేధించింది, %ాజ%లు మరియు %ాు%ల సభ్యులు సజాతీయ సమూహాలను ఏర్పరుచుకోవడంలో మరింతగా పునర్విభజన లేదా వర్గీకరణ చేయలేరని పేర్కొంది. అయితే, 2020లో, జస్టిస్ అరుణ్ మిశ్రా (ప్రస్తుతం పదవీ విరమణ పొందారు) నేతృత్వంలోని 5 మంది న్యాయమూర్తుల బెంచ్, రిజర్వేషన్ల ప్రయోజనం పేదలలోని పేదలకు అందడం లేదు కాబట్టి, ఈ తీర్పును పెద్ద బెంచ్ పునర్విచారణ చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది..ప్రమాణ స్వీకారం చేసిన ఒక రోజు తర్వాత జరిగిన తొలి సమావేశంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో తీవ్రమైన కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ఉచిత డయాలసిస్‌ను కేబినెట్ ప్రకటించింది.నేను బాధ్యతలు స్వీకరించిన తర్వాత సంతకం చేసిన మొదటి ఫైల్ కిడ్నీ రోగులకు సంబంధించిన నిర్ణయానికి సంబంధించినది. ఎన్నికల్లో కూడా ఇదే హామీ ఇచ్చాం. డయాలసిస్‌కు నెలకు దాదాపు రూ.20,000 నుంచి రూ.25,000 ఖర్చు అవుతుంది. ఇప్పుడు, హర్యానా ప్రభుత్వం ఖర్చులు భరిస్తుంది" అని ముఖ్యమంత్రి సైనీ అన్నారు.ప్రభుత్వ ఉద్యోగ నియామకాలపై, సైనీ గత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల పంపిణీని వ్యాపారంగా పరిగణిస్తోందని ఆరోపించారు. అసెంబ్లీ సమావేశానికి సంబంధించి, క్యాబినెట్ ఈ అంశంపై చర్చించినట్లు ఆయన చెప్పారు. , మరియు పండుగ సీజన్ తర్వాత, ఒకటి రెండు రోజుల్లో తేదీ ఖరారు చేయబడుతుంది. నేరస్థులు రాష్ట్రం విడిచి వెళ్లాలని లేదా కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించిన సైనీ, రైతులు తమ పంట యొక్క ప్రతి గింజను కనీస మద్దతుతో కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ధర (%మీశా%) పారదర్శకతకు, 50,000 ఉద్యోగాలు కల్పిస్తామని ఆయన వాగ్దానాన్ని గుర్తుచేసుకున్నారు, ఇప్పటికే 15,000 ఉద్యోగాలు కల్పించబడ్డాయి మరియు 25,000 ఉద్యోగాల నియామకాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్వహించబడతాయని ఆయన హామీ ఇచ్చారు

# సనాతన ధర్మ పరిరక్షణకు మహిళా అఘోరి దేశ పర్యటన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



గత కొన్ని రోజులుగా తెలంగాణలో సంచరిస్తు మహిళా అఘోరి(శివ విష్ణు బ్రహ్మ) తాజాగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని కీసరగుట్టలో ప్రత్యక్షమయ్యారు. శ్రీ భవాని శివ దుర్గా సమేత రామలింగేశ్వర స్వామికి స్వయంగా తన చేతులతో భస్మాభిషేకం చేశారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆ మహిళా నాగసాధు అఘోరి కొండపైన వెలిసిన శివలింగాలను స్పృశిస్తూ శివలింగాన్ని తాకి ఆనంద పరవశంలో ఒంటి కాలిపై నిలబడి ఆ మహాదేవుడిని ధ్యానించారు. అంతకుముందు విగ్రహ ధ్వంసానికి గురైన సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ గుడికి వచ్చిన అఘోరి ప్రత్యేక పూజలు నిర్వహించి, హోమం చేసి ఆలయ సంప్రోక్షణ చేపట్టారు. ఒంటి కాలిపై నిలబడి పూజలు చేశారు.తనను కలిసిన మీడియాతో మహిళా అఘోరి మాట్లాడుతూ తన విశేషాలను వెల్లడించారు. తన స్వస్థలం మంచిర్యాల అని, ఏడేళ్ళ వయసులో తన గురువు అఘోరి దీక్షను ఇవ్వడంతో హిమాలయాలకు వెళ్లిపోయానని, ప్రస్తుతం 27ఏళ్ళని, తాను 18శక్తి పీఠాలు, 12జ్యోతిర్లింగాలు దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. అఘోరి, నాగసాధు రెండు దీక్షలను తాను పూర్తి చేశానన్నారు.ఏండ్ల తరబడి హిమాలయాల్లో తపస్సులో ఉన్న తమకు అందరి మాదిరిగా చదువుకునే అవకాశం లేదని, అయితే దైవ కృపతో దేశంలోని ప్రముఖ భాషలను అర్థం చేసుకోగలుతానని, మాట్లాడుతానని వెల్లడించారు. గురువు అనుమతితో సనాతన ధర్మ పరిరక్షణకు హిమాలయాల్లోని కేదారనాథ్, కైలాష్ పర్వతాలను వీడి జనసంచారంలోకి వచ్చి ఐదేళ్ళుగా దేశంలో పర్యటిస్తున్నానని తెలిపారు. మరో 25సంవత్సరాలు మాత్రం తన దేహం భూమిపై ఉంటుందని అప్పటిదాక సనాతన ధర్మ సంరక్షణకు పాటుపడుతానని తెలిపారు.

ప్రజా గొంతుక

ఆదివారం 20 అక్టోబర్ 2024

# శతాబ్దాల చరిత్ర కలిగి " ప్రాభవం " కోల్పోతున్న తెలంగాణ శిల్పకళా " వైభవం "

## ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



అపర భద్రాద్రిగా పెరొందినను ఆదరణకు నోచుకోని ఇల్లంతకుంట “ రామాలయం “గత వైభవానికి “ మెరుగులు “ దిద్దడమే ప్రభుత్వాల “ గొప్ప” తనమా ?కాకతీయుల అద్భుత “ కళా సృష్టికి సిర్సపల్లి “ శివాలయమే “ తార్కాణందేవాలయాలపై రాజకీయపరమైన కుహనాశక్తుల “ నీలి నీడలు ““ యునెస్కో “ వారు స్పందించే వరకు మనవాళ్లు “ గాఢ నిద్రలోనే “తూర్పు నుండి పశ్చిమం వరకు... పడమర నుండి ఉత్తరం వరకు తెలంగాణ వ్యాప్తంగా శతాబ్దాల క్రితమే పురుడు పోసుకున్న అద్భుతమైన శిల్పకళా వైభవం రాను రాను తన ప్రాశస్త్యాన్ని... ప్రభావాన్ని కోల్పోతున్నది. మన గుళ్ళు... గోపురాలు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందినప్పటికీ మన పాలకుల... మన ప్రభుత్వాల నిర్లక్ష్యానికి అవి కాలగర్భంలో కలిసిపోయే ప్రమాదం ఉందని పురాతత్వ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. వందల సంవత్సరాల క్రితమే మన పూర్వీకులు... రాజులు... చక్రవర్తులు.... పురాతత్వశాస్త్రవేత్తల ఊహలకు సైతం అందరి విధంగా తీర్చిదిద్దబడిన శిల్పకళలతో కూడిన దేవాలయాలను భావితరాల కోసం కాపాడవలసిన ప్రభుత్వాలు చేతులెత్తేస్తుండడంతో చరిత్ర మనకు అందించిన అపూర్వ కళా సంపద కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. దేశవ్యాప్తంగా భద్రాచలం రామాలయానికి ఎంతటి గుర్తింపు ఉన్నదో.... కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఇల్లంతకుంట మండల కేంద్రంలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి సంబంధించిన రామాలయం కూడా అపర భద్రాద్రిగా పిలవబడుతున్న విషయం జగద్విదితమే. ప్రతి సంవత్సరం రాముల వారి కళ్యాణం భద్రాచలంలో ఏ స్థాయిలో జరుగుతుందో దాదాపు అదే స్థాయిలో ఉత్తర తెలంగాణలోని ఇల్లంతకుంట లో ఈ కళ్యాణ మహోత్సవ ఘట్టం అదే రీతిలో జరుగుతుండడం మన అందరికీ తెలిసిన విషయమే. అయినప్పటికీ ఇల్లందకుంట రామాలయాన్ని నభూతో న భవిష్యత్తు అనే తరహాలో తీర్చిదిద్దవలసిన ప్రభుత్వాలు మొక్కుబడి చర్యలకు మాత్రమే పరిమితం అవుతుండడం పట్ల భక్తులు... సామాన్య ప్రజల నుండి ఆగ్రహ వేషాలు వ్యక్తమవుతున్నాయి. ఇల్లంతకుంట ఆలయ పరిసరాలలో అపారమైన ల్యాండ్ బ్యాంక్ ఉన్నందున పర్యాటకులను విశేషంగా ఆకర్షించేలా ఈ ప్రాంతాన్ని టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేయడానికి ఏ ఒక్కరూ ముందుకు రాకపోవడం శోచనీయం. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ఆలయం చుట్టూ రాజకీయాలు చేసే నేతలు ఆ తర్వాత తమ హామీలను నిమజ్జనం చేయడం వరకే పరిమితం అవుతుండడం భక్తులను వహించడమే.సిర్సపల్లి “ శివాలయం “ పై అజ్ఞాత శక్తుల “ నీలి నీడలు “ ?ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో గల శివాలయం కూడా దాదాపు 11, 12వ శతాబ్దంలో అనగా సుమారు 800 సంవత్సరాల క్రితం కాకతీయ రాజులు తమ అద్భుతమైన తెలివితేటలతో... ప్రజ్ఞ పాటవాలతో శిల్పకళా వైభవం ఉట్టిపడేలా ఈ ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్రకారులు చెబుతుంటారు. దాదాపు 14 గుంటల విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ ఆలయం పై కొన్ని సంవత్సరాల నుండి గ్రామంలోని కొంతమంది శక్తులు పెత్తనం చలాయిస్తున్నట్లు సమాచారం. రామప్ప... వేయి స్తంభాల గుడి వంటి అపురూపమైన దర్శనీయ స్థలాలకు ఏమాత్రం తీసుకొని రీతిలో అద్భుతంగా చెక్కబడి మానవుని మేధాశక్తికి... అతనిలోని కళాతృష్ణకు ప్రతీకగా దర్శనమిస్తున్న సిర్సపల్లి “ శివాలయం “ 36 డిగ్రీల కోణంలో నిర్మించబడినట్లుగా తెలుస్తోంది. ఈ ఆలయం ప్రాంగణంలోని కోనేరు ( అనగా స్వయంభు గుండం ) కొన్ని శతాబ్దాల క్రితమే తనంతట తానుగా ఉద్భవించడం ( అనగా వెలిసినట్లు ) నేటికీ ఊహకందని విషయం గానే చెప్పుకోవచ్చు. ఎంతగా కరువు కాటకాలు వచ్చినను... ప్రకృతి వైపరీత్యాలు సంభవించినను ఈ కోనేరులో నీరు మాత్రం “ ఇంకి “ పోనేపోదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. పాతిక సంవత్సరాల క్రితం కెనాల్ లైనింగ్ పనుల కోసం వచ్చిన ప్రసాద్ అండ్ ప్రసాద్ అనే కంపెనీ ఈ ఆలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించిన విషయం విధితమే. ఇక్కడి శివాలయం నుండి అనేక ప్రాంతాలను స్పృశిస్తూ సాక్షాత్తు వేములవాడ వరకు పాదముద్రికలు ఉన్నట్లు సమాచారం. రామప్ప... వేయి స్తంభాల గుడి వంటి దర్శనీయ స్థలాలను తిలకించినప్పుడు ఆ రాతి స్తంభాలను మలచిన తీరును... వివిధ భంగిమలుగా ఆనాటి శిల్పులు తీర్చిదిద్దిన నైపుణ్యాలను... అద్భుత రాతి చెక్కడాలను చూసిన అనుభూతి కలుగడమే కాకుండా ఆ జ్ఞాపకాలు మదిలో స్థిరంగా ఉండిపోతాయి. కానీ రామప్ప... వేయి స్తంభాల గుడి వంటి అద్భుత శిలా సంపద మాదిరిగానే శతాబ్దాల క్రితం నిర్మితమైన సిర్సపల్లి “ శివాలయం “ మొత్తాన్ని సిమెంట్ తో ఫ్లోరింగ్ చేయడం వల్ల ఈ ఆలయం రాతి స్తంభాలతో నిర్మించబడిందా..... లేక మట్టి దిమ్మెలతో నిర్మించబడిందా అనే విధంగా ప్రస్తుతం దాని పరిస్థితి తయారయింది. దీనంతటికీ గ్రామంలోని కొన్ని అజ్ఞాత శక్తుల స్వార్థపూరిత చర్యలే కారణమని ఊహాగానాలు వినబడుతున్నాయి. శతాబ్దాల క్రితం నిర్మించబడిన అద్భుతమైన కళా సంపదను కాపాడవలసిన నేటితరం వినాశకర విధానాలకు శ్రీకారం చుట్టడం చరిత్ర ఎప్పటికీ క్షమించదని





కొంతమంది గ్రామస్తులే బహిరంగంగా వ్యాఖ్యానిస్తుండడం గమనార్హం. సిమెంటు కోటింగ్ వల్ల గత వైభవాన్ని... గత ప్రాశస్త్యాన్ని... గతంలోని తేజస్సును కోల్పోయి ఈ శివాలయం అంద విహీనంగా తయారు కావడం పట్ల నిజమైన భక్తులలో ఆవేదన ఆందోళన వ్యక్తమవుతోంది. వందలాదిమంది శిల్పులు పెద్ద పెద్ద బండరాళ్లను ఏళ్ల తరబడి శ్రమించి అద్భుతమైన కళాఖండాలతో ఈ శివాలయాన్ని నిర్మిస్తే నేడు గత ఆనవాళ్లు కనుమరుగై కళా విహీనంగా దర్శనమిస్తోంది. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు అనేక గ్రామాల నుండి భక్తజనులు వేలాదిగా తరలివస్తుండడంతో ఈ గ్రామంతో పాటు శివాలయం ప్రాంగణం కిక్కిరిసి దర్శనమిస్తుంటుంది. దాదాపు కొన్ని వేల మందికి ఆరోజు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడం ఆనవాయితీగా వస్తోంది. ఇంతటి ప్రశస్తమైన సిర్సపల్లి శివాలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తేవాలని రోజురోజుకు డిమాండ్ పెరుగుతున్నప్పటికీ ఒక వర్గానికి చెందిన కొంతమంది ఈ ప్రయత్నానికి అడ్డుపడుతున్నట్లు సమాచారం. దేవాదాయ శాఖ అధికారుల అలసత్వం వల్ల ఈ శివాలయం ఎండోమెంట్ పరిధిలోకి వెళ్లడం లేదా..... లేక కొంతమంది స్వార్థపూరిత చర్యల కారణంగా ఆటంకం ఏర్పడుతోందా అనేది ప్రశ్నార్థకంగా తయారైంది.“ యాదాద్రి “ వరకే పరిమితమైతే మిగతా ఆలయాల పరిస్థితి ఏమిటి హైదరాబాద్ సమీపంలో గల యాదాద్రి దేవాలయాన్ని వేల కోట్ల రూపాయలతో తీర్చిదిద్దితే రాష్ట్రంలోని మిగతా దేవాలయాల పరిస్థితి ఏమిటని సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. అద్భుతంగా నిర్మించబడి ఆ తర్వాత ప్రభావాన్ని కోల్పోయిన దేవాలయాలు అడుగడుగున ఉన్నాయని... వాటిని జీర్ణోద్ధరణ చేయవలసిన ప్రభుత్వాలు యాదాద్రి వంటి కొన్ని దేవాలయాల అభివృద్ధి వరకే పరిమితమై మిగతా వాటిని గుర్తించకపోవడం ఎంతవరకు సమంజసం అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధికి నోచుకోకుండా మసకబారిన శిల్పకళా సౌందర్యంతో ఉట్టిపడే ప్రతి ఆలయాన్ని గుర్తించి భక్తుల మనోభావాలకు అనుగుణంగా తీర్చిదిద్దినట్లయితే రాష్ట్రంలో కొత్తగా అనేక టూరిజం స్పాట్లు ఏర్పడే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ప్రకటనల వరకే పరిమితమైతే ఎలా ?వేములవాడ... కొండగట్టు దేవస్థానాలను 100 కోట్ల చొప్పున నిధులు కేటాయించి తెలంగాణకే తల మానికంగా వాటిని తీర్చిదిద్దుతామని ప్రభుత్వాలు ప్రకటనలు ఇవ్వడం తప్ప ఏళ్లు గడుస్తున్నప్పటికీ తాము ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం పట్ల ముఖ్యమంత్రి లాంటి నేతల పట్లనే ప్రజలు విశ్వాసం కోల్పోయే పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానాలు వినబడుతున్నాయి. ప్రతి సంవత్సరం పొడవునా సాధారణ భక్తులు... అంజన్న భక్తులు లక్షలాదిగా తరలివచ్చే కొండగట్టు పుణ్యక్షేత్ర పరిస్థితి దశాబ్దాల తరబడిగా దారుణంగా ఉంటున్నప్పటికీ స్పందించడానికి ఇంతవరకు ఏ ఒక్క ప్రజా ప్రతినిధి ముందుకు రాకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇకపోతే భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందడం వల్ల ఉత్సవాల సమయంలోనే కాకుండా ఏడాది పొడవునా భక్తుల తాకిడి విపరీతంగా ఉంటుందని... ఎవరు శ్రద్ధ చూపడం లేదని కొత్తకొండ ప్రాంతవాసులు పేర్కొంటున్నారు. హుస్నాబాద్ శివారులో ఒక రైతు పొలం నుండి 20 సంవత్సరాల క్రితం అతిపెద్ద శివలింగం బయల్పడగా... పొట్లపల్లి గ్రామస్తులు సంఘటితమై రామలింగేశ్వర స్వామి ఆలయ నిర్మించి ప్రతి ఏటా తమ సొంత ఖర్చులతో ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ దేవాలయాన్ని స్వయంభు దేవాలయంగా ప్రతి ఒక్కరు పిలుస్తుండడంతో సిద్దిపేట జిల్లాలో ఈ పుణ్యక్షేత్రం దర్శనీయస్థలంగా భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్న సంగతి తెలిసిందే.“ యునెస్కో “ వాళ్లు స్పందించే వరకు మన ప్రభుత్వాలు “నిద్రావస్థలోనే “ ?ప్రపంచ ప్రాచీన వారసత్వ సంపదగా రామప్ప.... వేయి స్తంభాల గుడి ప్రాంతాలను యునెస్కో వాళ్లు గుర్తించే వరకు మన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిద్రావస్థలోనే ఉండడం దారుణమైన విషయమని... యునెస్కో స్పందన తర్వాత బిజెపి నేత కిషన్ రెడ్డి పర్యాటక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కేంద్రం నుండి కొన్ని నిధులు మంజూరు చేయించారని... ఆ తర్వాత పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందన తయారైనట్లు విమర్శలు వెలువెత్తుతున్నాయి. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే ప్రపంచంలోనే అత్యంత బిగ్గెస్ట్ జన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క... సారలమ్మలు కొలువుండే ప్రాంతాన్ని కొన్ని వేల కోట్లతో అభివృద్ధి చేయవలసి ఉన్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం విషయంలో పోటీపడుతుండడం ఎంతైనా బాధాకరం. ఇప్పటికైనా ప్రభుత్వాలు చొరవ చూపి మన ఆలయాలను... మన శిల్పకళ సంపదను పదిలంగా కాపాడినప్పుడే ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆనాటి తరాలకు చెందిన “ శిల్పుల “ ప్రజ్ఞ పాటవాలను మనం గుర్తించినట్లు అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదేమో అనిపిస్తుంది.

## ఉన్నత చదువుల తో మనిషి జీవితం మారుతుంది

/వరకాంతం జంగారెడ్డి ఆదిమహావిష్ణు దేవాలయ చైర్మన్
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో శనివారం రోజున గ్రామపంచాయతీ ఆవరణంలో పేరెంట్స్ మీటింగ్ ను చౌటుప్పల్ మండల ఎంఈఓ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురువా రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆదిమహావిష్ణు దేవాలయం చైర్మన్ పరకాంతం జంగారెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని పాఠశాలను అన్ని రకాలుగా కాపాడుకొని విద్యార్థిని విద్యార్థుల సంఖ్యను పెంచుతూ మన యొక్క పాఠశాలను కాపాడుకోవాలని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా గ్రామంలోని ప్రజలు తమ యొక్క పిల్లలను మన గ్రామ పాఠశాలకు పంపించవలసిందిగా కోరారు.కొన్ని సంవత్సరాల క్రితం చుట్టుపక్కల గ్రామాలకు దేవలమ్మ నాగవరం గ్రామ పాఠశాల అన్నింటికీ మూలంగా ఉండేదని అన్నారు.రానురాను చుట్టుపక్కల గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలు ఏర్పడడం వల్ల మన గ్రామ పాఠశాలలో హాజరు శాతం తక్కువగా అవుతున్నదనీ మన గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించవలసిన ఆయన విజ్ఞప్తి చేశారు.మన పాఠశాలలో దాదాపుగా అన్ని వసతులతో కూడియున్నది. అన్ని రకాలుగా చదువుకు అనుకూలంగా ఉన్నది.మన పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం కూడా చెప్తున్నారు కాబట్టి గ్రామ ప్రజలందరూ కూడా మన గ్రామ పాఠశాలను కాపాడుకోవాలి,మన పిల్లల యొక్క విద్యను పెంపొందించుకోవాలని కోరారు. పాఠశాలకు ఇంకా ఏమన్నా కావాలంటే నా వంతు ప్రయత్నం చేసి అండగా నిలబడతానని అన్నారు. విద్యార్థుల శుభ్రత పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని వారి చదువు పట్ల ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆయన అన్నారు.సమాజంలో చదువుకు చాలా విలువ ఉన్నదని చదువును కాపాడుకుంటే ప్రతి మనిషి జీవితంలో మార్పు వస్తుందని చదువుల వల్ల ప్రతి మనిషి జీవితంలో మార్పు వస్తుందని అన్నారు. కాబట్టి ప్రతి తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహించి పిల్లలకు ఉన్నత చదువులు చదివించాలని ఆయన కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురువా రావు మాట్లాడుతూ తమ పిల్లలను తల్లిదండ్రులు ప్రతి రోజు శుభ్రంగా తయారుచేసి పాఠశాలకు పంపాలని ఆయన అన్నారు. తమ పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని వారు చదువుకున్న చదువులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని కోరారు.మన పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం తో పాటు చదువు చెప్పడానికి ప్రతి సబ్జెక్టు టీచర్ పాఠశాలలో ఉన్నారని అన్నారు. ఈ పాఠశాల చాలా విశాలమైనదని ఇటువంటి విశాలమైన పాఠశాల ఈ మండల కేంద్రంలో ఎక్కడ లేదని అన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కన్వీనర్ గట్టు సుధాకర్, ఎంపీయుపిఎస్ ప్రధానోపాధ్యాయులు కోమటిరెడ్డి నర్సిరెడ్డి పాఠశాల కమిటీ చైర్మన్ ధనలక్ష్మి, పాఠశాల మాజీ చైర్మన్ ఊదరి రమేష్, మాజీ వార్డ్ మెంబర్ మల్కాపురం లింగస్వామి, చీమర్ల ఐలయ్య, కాసీం, మూడుగుల లింగస్వామి, మూడుగుల నరసింహ, పెంబళ్ల రవలీల, మూడుగుల శిరీష,ఆశా వర్కర్లు డాకోజి శోభ,వడ్డేపల్లి యశోద, ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, మహిళా సంఘం వారు తదితరులు పాల్గొన్నారు.

## రేపత్ రెడ్డిప్రభుత్వంపైమాదిగలుయుద్ధానికి సిద్ధంకావాలి

సునీల్ మాదిగపిలుపు...
ప్రజా గొంతుక న్యూస్/
బోనకల్. ప్రతినిధి మంద అశోక్





ఖమ్మం కేంద్రంగాఈ నెల 25 మాదిగల ధర్మ యుద్ధ ఉమ్మడి జిల్లా మహాసభ ను విజయవంతం చేయండి.ఈనెల 25 న ఖమ్మం పట్టణకు మందకృష్ణ మాదిగ రాకమాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు..మధిర నియోజకవర్గ పట్టణ కేంద్రంగా ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ ఎఫ్ ఎమ్ ఎస్ పి అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం మధిర ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండూరు రాజేష్ మాదిగ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తుంది అని ఎస్సీ వర్గీకరణ చేయకుండా ఉద్యోగ నియమకాలు నియమిస్తూ మాదిగలను మోసం చేస్తూ మాలలకు వత్తాసు పలుకుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై యుద్ధం తప్పదని కాంగ్రెస్ ప్రభుత్వం పై మాదిగల యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునివ్వడం ఇవ్వడం జరిగింది జరిగింది ఈ నెల 25న కృష్ణ మాదిగ ఖమ్మం పట్టణమునకు విచ్చేస్తున్నారని జరిగే ఈ మాదిగల ధర్మయుద్ధ ఉమ్మడి జిల్లా సభ కు ముఖ్య నాయకులు కార్యకర్తల జిల్లా సదస్సుకు విద్యార్థులు మేధావులు ఉద్యోగస్తులు కార్యకర్తలు అభిమానులు నాయకులు తదితరులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలోఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు కనకపుడి శీను మాదిగ ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి రత్నాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ నూకల నాగేశ్వరావు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ చింతకాని మండల అధ్యక్షులు ఎం ఎస్ పి మధిర మండల నాయకులు రాయబారపు దాసు మాదిగఎమ్మార్పీఎస్ చింతకాని మండల నాయకులు చాట్ల రాజేష్ మాదిగఎం ఈ ఎఫ్ సీనియర్ నాయకులు పార్షపు అనొక మాదిగ గట్టి గుండె కిషోర్ మాదిగ కంచర్ల ప్రభాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ యం ఎస్ యఫ్ మధిర నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కాటమయ్య రక్షణ.కవాచాల కిట్లు.పంపిణీ చేసిన

# ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి అక్టోబర్ 19 ప్రజా గొంతుక ప్రతినిధి

భువనగిరి జిల్లాలోని అనాజిపురం సమీపాన ఓ ఫంక్షన్ హాల్ లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవాచ కిట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గీత కార్మికులకు రక్షణ కవాచ కిట్లను.ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు ప్రభుత్వం కల్లుగీత కార్మికుల పట్ల వారి సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు

## ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సులర్ గా,నియమితులైన ఎం కుమార్ కి శుభాకాంక్షలు తెలియ,చేసిన , నవతరం



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్

107 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్ గా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్. యం కుమారు ని నియమించటాన్ని స్వాగతిస్తున్నామని నవతరం అధ్యక్షులు కోట లోకేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన అనుభవం, సీనియారిటీ సాంకేతిక పరిజ్ఞానంతో పాటు అకాడమిక్ పరంగా అన్ని అర్హతలు కలిగి ఉన్న డైనమిక్ ప్రొఫెసర్. నూతన వైస్ ఛాన్సులర్ యం కుమారుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో నవతరం ప్రధాన కార్యదర్శి మేకల రమేష్ పాల్గొన్నారు.

# మందమర్రి పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



మందమర్రి పట్టణం శనివారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పట్టణంలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు సినిమా హాల్ రోడ్డు 15 .14 .16 .17 . నాలుగు వార్డులకు ప్రధాన రహదారి అయినా రైల్వే స్టేషన్ రోడ్డు నుండి ఓర్రే గడ్డ సెవెన్ హిల్స్ హైస్కూల్ వరకు సినిమా హాల్ రోడ్డుకు 78 లక్షలతో సిసి రోడ్డు ప్రధాన కల్వర్టుకు ప్రారంభ నిర్మాణ పనులకు భాగ్యనగర్ కాలనీ అండర్ డ్రైనేజ్ పైపులైను ప్రధాన కల్వర్టు 30 లక్షల 50 వేల రూపాయలతో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలతో కలిసి శంకుస్థాపన చేసినారుఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వాధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడుంబా తయారు చేస్తున్న వ్యక్తి అరెస్ట్



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట అక్టోబర్ 19

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ప్రగతి సింగారం, గంగిరేణి గూడెం, వసంతపూర్ గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గంగిరేణి గూడెం గ్రామానికి చెందిన బానోతు రమేష్ అనే వ్యక్తి గుడుంబా తయారు చేస్తున్నాడని సమాచారం మేరకు అతని ఇంటి వైపు వెళ్ళగానే పోలీసులు వస్తున్నారని గమనించి గుడుంబా ప్యాకెట్లను పడేసి పారిపోతుండగా ఎస్సై ప్రమోద్ కుమార్ కానిస్టేబుల్స్ రమేష్ ను పట్టుకొని అరెస్టు చేసి పది లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# చండూరు ప్రభుత్వ పాఠశాల లో కీచక "హెడ్ మాస్టర్"....




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 19:నల్లగొండ జిల్లా

మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు ఆరోపించిన వంట చేసే మహిళలు...మీరు వంట మనుషుల పాఠశాల టీచర్ల ఇంత వయ్యారంగా ముస్తాబై వస్తున్నారు... గదిలోకి రండి ఎవ్వరు లేరు అంటూ మహిళలకు పిలుపులు...సభ్య సమాజం తలదించుకునే విధంగా "హెడ్ మాస్టర్" ప్రవర్తన...హెడ్ మాస్టర్ పై చర్యలు తీసుకోవాలని పలుమార్లు అధికారులకు తెలిపిన చర్యలు శూన్యం....డీఈవో కార్యాలయంలో జిల్లా అధికారులు అదనపు కలెక్టర్, మరియు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) కు ఫిర్యాదు చేసిన బాధితులు... కీచక హెడ్మాస్టర్ పై విచారణకు ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్..మహిళా బాధితులకు పలువురు విద్యార్థి సంఘం నాయకుల మద్దతు..చేశారు

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా కోల రాజు.

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కోల రాజు ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాయికల్ మండల అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కోలరాజు చేసిన సేవలను గుర్తించి ఆయనను మండల అధ్యక్షుడిగా నియమించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా నియమించబడిన కోల రాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం కృషి చేస్తానని,తన ను మండల అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్,నియామకం కు కృషి చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిగేల రవీందర్,జగిత్యాల జిల్లా నాయకులు పడాల శ్రీను, చింతల గంగాధర్,నాచుపల్లి గంగారెడ్డి,రాయికల్ మండల,గ్రామాల తెలంగాణ ఉద్యమకారులకు రాజు కృతజ్ఞతలు తెలిపారు.

# నిషేధిత మావోయిస్టు పార్టీ దళ సభ్యులు లొంగుబాటు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ రాష్ట్ర నిషేధిత మావోయిస్టు పార్టీ చర్ల ఏరియాకు చెందిన ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు మరియు ఒక ధళసభ్యుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు మరియు 141 బెటాలియన్ సిఆర్పిఎఫ్ అధికారుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోవడం జరిగింది. వారు పొడియం మంగు దేవేందర్. తండ్రి ఇడుమ, 26 సంవత్సరాలు, తుమ్రేల్ గ్రామం,పామేడు పిఎస్, బీజాపూర్ జిల్లా, చత్తీస్గఢ్.మడివి అడిమే అనూష, తల్లి లేట్ మంగ, 23 సంవత్సరాలు, కొరకట్ పాడు గ్రామం, చర్ల మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుడం సోమల్, తండ్రి.అయితయ్య, 22 సంవత్సరాలు, దళసభ్యుడు. గొల్లగుప్ప గ్రామం, ఎటపాక పిఎస్, అల్లూరి సీతారామరాజు జిల్లా, ఆంధ్రప్రదేశ్.ఈ ముగ్గురు 2018-19 సంవత్సరంలో నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ లో అల్లూరి సీతారామరాజు డివిజన్లోని చర్ల ప్లటూన్లో సాయుధ దళసభ్యులుగా చేరినారు. అనంతరం పొడియం మంగు, మడివి అడిమే ఇద్దరూ ఏరియా కమిటీ సభ్యులుగా ప్రమోషన్ పొందినారు.ఇప్పటివరకు వీరు ముగ్గురు నిషేధిత సీపిఐ మావోయిస్టు పార్టీ చర్ల ప్లటూన్లో పనిచేయడం జరిగింది. వీరి ఒక్కొక్కరిపై నాలుగు లక్షల రివార్డు కలదు.జిల్లా పోలీసులు ఏర్పాటుచేసిన "ఆపరేషన్ చేయూత" ద్వారా కౌన్సిలింగ్ కార్యక్రమంలో హాజరయిన కుటుంబ సభ్యులు మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులను బయటకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే జనజీవన స్రవంతిలో కలిసి సాధారణ జీవితాన్ని గడపాలని నిర్ణయించుకుని వీరు లొంగిపోవడం జరిగింది.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాయికల్ మండల అధ్యక్షుడిగా కోల రాజు

## ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కోల రాజు ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాయికల్ మండల అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కోలరాజు చేసిన సేవలను గుర్తించి ఆయనను మండల అధ్యక్షుడిగా నియమించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా నియమించబడిన కోల రాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం కృషి చేస్తానని,తన ను మండల అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్,నియామకం కు కృషి చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిగేల రవీందర్,జగిత్యాల జిల్లా నాయకులు పడాల శ్రీను, చింతల గంగాధర్,నాచుపల్లి గంగారెడ్డి,రాయికల్ మండల,గ్రామాల తెలంగాణ ఉద్యమకారులకు రాజు కృతజ్ఞతలు తెలిపారు.



(T.S. Regd)
తెలంగాణ ఉద్యమకారులఫోరం
తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం
రాష్ట్ర కమిటి
సెల్ : 7702877493, 9347237778

Ref.no- 06-10-2024.dt.tuf 19-10-2024.
18-10-2024.dt tuf

నియామక పత్రం
శ్రీ కోల రాజ్ గారిని
తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్
జగిత్యాల జిల్లా
రాయికల్ మండల అధ్యక్షులు గా
నియమిస్తూ ప్రకటించటమైనది

DR చీమ శ్రీనివాస్
చైర్మన్



# యాదాద్రి భువనగిరి జిల్లా అధికార ప్రతినిధి సోమారం శంకరయ్య

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం చిన్న రావులపల్లి గ్రామానికి చెందిన సోమారం శంకరయ్య యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధికార ప్రతినిధిగా నియామకం అయినారు. తెలంగాణ కొరకు అనేక ఉద్యమాలలో పాల్గొని తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తింపు పొందిన ఉద్యమకారులు శంకరయ్య. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధికార ప్రతినిధిగా నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు క్రిస్టఫర్ కు ధన్యవాదాలు తెలిపారు. నా మీద నమ్మకంతో నియామకం చేసిన ఫోరం పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమకారుల కోసం తన వంతు కృషి చేస్తానని ప్రభుత్వం చెప్పిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# నల్లగొండ జిల్లా జట్టుకు ఎంపికైన మైనార్టీ గురుకుల విద్యార్థి

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు




నల్లగొండ పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో శనివారం జరిగిన డివిజన్ వాలీబాల్ పోటీల్లో మండలంలోని పిట్టలగూడెం గ్రామానికి చెందిన మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థి మనోహర్ ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. ఆదివారం నిర్వహించే ఉమ్మడి జిల్లా జట్టు ఎంపికలో పాల్గొననున్నాడు. ప్రతిభా కనబరిచి నల్లగొండ జిల్లా జట్టుకు ఎంపికైన మనోహర్ ను కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఫారూక్, వార్డెన్ సయ్యద్ మియా, పిఈటి శ్రీనులు అభినందించారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి: స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి.
కరుణాకర్./ఎల్లారెడ్డి. 19.అక్టోబర్. 24.



ఎల్లారెడ్డి నియోజకవర్గం: పీఏసీఎస్ ఆధ్వర్యంలో నాగిరెడ్డి పేట్ మండలంలోని మల్తుమ్మద సొసైటీ పరిధిలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రామ్ రెడ్డి కలిసి ప్రారంభించారు. కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ మద్దతు ధరలు పోందాలని రైతులకు సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు లేకుండా రైతులకు మోసం జరగకుండా తూకం వేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో ప్యాడి క్లీనింగ్ మిషన్ లు కొనుగోలు చేసి రైతులకు ఆసరా గా నిలుస్తామన్నారు. కొనుగోలు కేంద్రాలలో లలో ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రైతులను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేస్తే సహించేది లేదు అని %మీూా% మదన్ మోహన్ గారు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. రైతులు సంతోషంగా ఉంటే గ్రామాలు, రాష్ట్రాలు, మన దేశం సుభిక్షంగా ఉంటుంది అని అన్నారు. రైతులను ఇబ్బంది పెట్టిన వారిపైనా చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలి అని అధికారులకు %మీూా% మదన్ మోహన్ గా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రామ్ రెడ్డి, మాల్తుమ్మెద సొసైటీ ఛైర్మన్, ఎల్లారెడ్డి %ూవీజ% డైరెక్టర్లు నాగిరెడ్డి పెట్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ నాయకులు, గ్రామా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నరు

# దివాకర్ రావు ప్రోత్సాహంతోనే మందపల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులపై దాడులు

దాడిలో గాయపడిన వారిని పరామర్శించిన నాయకులు
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలో శుక్రవారం మాజీ వైస్ ఎంపీపీ మందపల్లి శ్రీనివాస్ అదే గ్రామానికి ముగ్గురు యువకుల మధ్య జరిగిన పరస్పర దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న వారిని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హాస్పటల్ లో దాడి జరిగిన తంగెళ్ల రాజేష్ ,దేవనేని రాజశేఖర్ లు చికిత్స పొందుతున్నారు వారిని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి తో పాటు హాజీపూర్ మండల కాంగ్రెస్ శ్రేణులు పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడిలో గాయపడిన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ,ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అండగా ఉన్నారని భరోసా కల్పించారు.అనంతరం పూదరి తిరుపతి ,ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కు నియోజకవర్గంలో ప్రజల ఆదరణ చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులపై దాడులకు పల్పడుతున్నారని మండిపడ్డారు.ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ను బదునం చేయాలనే ఉద్దేశ్యంతోనే మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు తన అనుచరులతో కాంగ్రెస్ నాయకులపైన దాడులు చేస్తున్నారని అన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ హాజీపూర్ మండల అధ్యక్షులు తోట తిరుపతి మాట్లాడుతూ...మాజీ వైస్ ఎంపీపీ మందపల్లి కాంగ్రెస్ నాయకులపై ఎదురు దాడి చేస్తూ తన పైన దాడి చేశారని హైడ్రామా సృష్టించడం విడ్డురంగా ఉందాని హెద్దేవా చేశారు.గత పది సంవత్సరాలలో పోలిసు వ్యవస్థను మందపల్లి శ్రీనివాస్ గుప్పిట్లో ఉంచుకొని తనపైన అనేక కేసులు నమోదు చేశాడని తెలిపారు.బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులపైన దాడులు చేస్తూ కాంగ్రెస్ నాయకుల దాడి చేస్తున్నారని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.మందపల్లి శ్రీనివాస్ గుడిపేట్ ఆర్ %ౘ% ఆర్ కాలనిలో ప్రభుత్వ పాట్లను ఆక్రమించి 5 లక్షల చొప్పున అమ్ముకున్నారని తెలిపారు.రాపల్లి ఆర్ %ౘ% ఆర్ కాలనిలో తనకు ప్రభుత్వం కేటాయించిన పాట్లనుతో పాటు మరికొంత భూమిని ఆక్రమించుని ఇంటి నిర్మాణం చెప్తాని తెలిపారు.బిఆర్ఎస్ నాయకులు అక్రమాలు చేయలేదని మంచివారని మాజీ ఎమ్మెల్యే దివాకర్ అనడం సిగ్గు చేటని అన్నారు.బిఆర్ఎస్ నాయకులు ఎలాంటి అక్రమాలు చేయలేదని నిరూపించాలంటే ఆదివారం గుడిపేట్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చి ప్రమాణం చేయాలనీ దివాకర్ రావు కు తోట రవి సవాల్ విసిరారు

# శంషాబాద్‌లో అశ్రీత ఎన్జీఓ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలనపై అవగాహన కార్యక్రమంలి

బాల్య వివాహాల్లు,బాల కార్మికుల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి
రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ మాధవి రెడ్డి,కోఆర్డినేటర్ పర్వతాలులి
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





శంషాబాద్‌లో అశ్రీత ఎన్జీఓ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ మాధవి రెడ్డి నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ పర్వతాలు, సోషల్ వర్కర్లు దశరథ్, జీ రాధికలు పాల్గొన్నారు.ముఖ్య సందేశాలు:1. సమాజంలో అవగాహన: మాధవి రెడ్డి బాల్య వివాహాలు మరియు బాల కార్మికుల నిర్మూలనపై సమాజంలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సిపిఐ పార్టీ ద్వారా ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పర్వతాలు తెలిపారు.2. సామాజిక బాధ్యత: భవన కార్మికుల సంఘం అధ్యక్షుడు ప్రభువు ముదిరాజ్, సిపిఐ సీనియర్ నాయకులు యాదగిరి లాంటి ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని, ఈ సమస్యలపై చర్చించారు. జీ. రాధిక పిల్లల హక్కులను రక్షించి, వారికి విద్యకు ప్రోత్సాహం కల్పించాలని సూచించారు.3. ప్రభుత్వ సహాయం: ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ఈ సమస్యలను అధిగమించవచ్చని మాధవి రెడ్డి తెలిపారు.4. పోలీసుల సూచనలు: శంషాబాద్ ఆర్జీఐ పోలీసులు బాల్య వివాహాలు లేదా బాల కార్మికత విషయాలు జరిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.మొత్తంగా, ఈ కార్యక్రమం సమాజంలో అవగాహన పెంచి, పిల్లల భవిష్యత్తును కాపాడడంపై దృష్టి పెట్టడం జరిగింది.

# నేడే మెగా రక్తదాన శిబిరం...

రక్తదాతలు చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి ముందుకు రావాలి..
కామారెడ్డి జిల్లా. ప్రజాగొంతుక ప్రతినిధి.(కరుణాకర్ )అక్టోబర్. 19.24.




తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఆదివారం రోజున ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని చిన్నారులకు రక్తం దొరకక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని వారి ప్రాణాలను కాపాడాలని మంచి ఉద్దేశంతో ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ మరియు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి లు రక్తదానం చేసిన రక్తదాతలను అభినందించడానికి రావడం జరుగుతుందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న యువత రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు ఒక రక్తదాత చేసే రక్తంతో ఒక చిన్నారి ప్రాణాలను 15 రోజుల పాటు కాపాడవచ్చునని రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు రక్తదానం చేయాలనుకునేవారు మరిన్ని వివరాల కోసం 9492874006 నంబర్ కి సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్ ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్ ఉపాధ్యక్షులు జమీల్ హైమద్ డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్ రమణ లు పాల్గొనడం జరిగింది.

# అన్నెపర్తి జ్ఞాన సుందర్ పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ ఎస్ సాజిద్ ఖాన్
ప్రజా గొంతుక న్యూస్,సూర్యాపేట:



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అన్నె పర్తి జ్ఞానసుందర్ ని రాజకీయజీవితం మాదిగల చేతుల్లో అంతం చేస్తామని ఎమ్మార్పీఎస్ నాయకుల వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ ఎస్ సాజిద్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జ్ఞాన సుందర్ పుట్టుకకు మాల కులం అయిన జీవితంలో మాదిగ కులం వారి చైతన్యం కొరకు సమాజ చైతన్యం దిశగా పనిచేస్తున్నాడనికులం కావాలా, కుటుంబం కావాలా అంటే సమాజం కావాలనే వ్యక్తిత్వం ఆయనదని అన్నారు. సమాజ సేవకునికి కులం అంటగట్టడం అర్థ రహితమని, జ్ఞానసుందర్ సమాజం కొరకు ఎన్నో ప్రజా ఉద్యమాలు నిర్వహించిన నాయకుడు. కులమతాలకు అతీతంగా ఎంతోమందికి విద్యను అందించేందుకు కృషి సల్పారని, నాయకులుగా ఉపన్యాసకలుగా ఎందరికో తర్ఫీదు ఇచ్చాడు. శాస్త్రీయ పద్ధతుల్లో జనాభా లెక్కలు తీసి ఏ ఒక్క కులానికి అన్యాయం జరుగకుండా వర్గీకరణ చేయాలనేది జ్ఞానసుందర్ డిమాండ్ అని అభిప్రాయపడ్డారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకులు మంద కృష్ణ, అధికారంలో లేని కాంగ్రెస్ పార్టి నేతలను ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే అధినాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పై విమర్శలు చేయడం సహేతుకం కాదు.నిరుద్యోగులు ఓ వైపు ఉద్యోగాలు నింపమని ధర్నాలు, కృష్ణ మాదిగ రిజర్వేషన్ల వర్గీకరణ జరిగిన తర్వాత ఉద్యోగాలు నింపమంటారు. మాలలేమో జనాభ లెక్కలు తేలేంత వరకు వర్గీకరణ చేయవద్దాంటారు. అసలు వర్గీకరణ వద్దాంటారు. ప్రభుత్వం ఎవరి మాట వినాలి. కృష్ణ మాదిగ బిజెపి కి ఓట్లు వేయమంటిరి ఇపుడేమో కేంద్రం లో అధికారం లేని కాంగ్రెస్ ను నిందించడం ధర్మం కాదు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అధ్యయనం తదుపరి తప్పులు లేకుండా వర్గీకరణ చేస్తుందని వెల్లడించారు.

# హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మ్యాత్స్ మరియు బొట్నీ ఉపాధ్యాయులను వెంటనే నియమించాలి

కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా
ప్రజా గొంతుక న్యూస్
ప్రతినిధి:అక్టోబర్19: హాలియా




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సందర్శించి వారి సమస్యలు తెలుసుకోనీ వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కళాశాలమందు ధర్నా చేయడం జరిగింది అనంతరం నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్ మాట్లాడుతూ కళాశాల ప్రారంభమై సుమారు 5 నెలలు గడుస్తున్న విద్యార్థులకు మాథ్స్ మరియు బాట్నీ చెప్పడానికి ఉపాధ్యాయులు లేకపోవడం గమనార్హం ఇంటర్ మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరం విద్యార్థులు కలిపి ఎం పి సి బై పి సి చదువుతున్న విద్యార్థుల సంఖ్య 118 మంది ఉన్నారు. పేద మధ్య తరగతి చదువుకునే ప్రభుత్వ కళాశాల లో ఉపాధ్యాయ ల లోటు ఉంటే వాళ్ళు విద్యను ఎలా కొనసాగించాలి అని అన్నారు,వెంటనే మ్యాత్స్, మరియు బోటనీకి ఉపాధ్యాయులని నియమించాలని ఎస్ ఎఫ్ ఐ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారుతున్న విద్యార్థుల భవిష్యత్తు మాత్రం మారడం లేదు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారింది జూనియర్ కళాశాలలో కనీస మౌలిక వసతులు బాత్రూంలో, ప్రహరీ గోడ, లైట్స్, వాటర్, ఫ్యాన్స్,లేక విద్యార్థులు వసతులు పడుతున్నారు. తక్షణమే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో అనుముల మండల కార్యదర్శి ఆలేటి చెందు, హాలీయ టౌన్ అధ్యక్షులు వర్షిత్, వరప్రసాద్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఎం బీ బీ ఎస్ సీట్లు సాధించిన ఏటీఆర్ హై స్కూల్ విద్యార్థులు

**ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ 19**



మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రంలోనిఏటీఆర్ హై స్కూల్ లో చదువుకున్న అంకిళ్ల తనుశ్రీ కాకతీయ ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వరంగల్ ,నితిన్ ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వనపర్తి,బేతి అర్చన అరుంధతి మెడికల్ కాలేజ్ హైదరాబాద్ నందు సీట్లు సాధించారు.ఎంబీబీఎస్ సీట్లుసాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ అంజిరెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అంజి రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు మాపాఠశాలనుండి 15 పైగా ఎంబీబీఎస్ సీట్లు అదేవిదంగా 2 ఎన్ఐటి సీట్లు 30 పైగా బీటెక్ సీట్లు సాధించడం సంతోషంగా ఉందనితెలిపారు.రానున్న రోజుల్లో వందకుపైగా ఎంబీబీఎస్,ఐఐటీ మరియు ఎన్ ఐ టి సీట్లు సాధిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో. పాఠశాల ఉపాధ్యాయులు జయరాజ్ ,బలరాజ్,మహేష్,శివ కుమార్, లక్ష్మణ్,చందూలాల్,ఆంజనేయులు, పి ఈ టి అరుణ్,జీజీరాణి,రాఘవేంద్రమ్మ,లావణ్య,అనిత,పద్మ,నిర్మల,సభా,శ్రీలత,జ్యోతి,మైమూద్,ఎజాస్,అన్వర్ పాల్గొన్నారు.

# కుడకుడ లో ఐకెపి కేంద్రం ప్రారంభించిన వార్డు కౌన్సిలర్ వేములకొండ పద్మ

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




రైతులు తమ గ్రామంలోని ఐకెపి కేంద్రాల వద్ద ధాన్యం విక్రయించి, ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర పొందాలని ఒకటవ వార్డు కౌన్సిలర్ వేములకొండ పద్మ అన్నారు. శనివారం నాడు సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడ నందు ధాన్యం కొనుగోలు కేంద్రం ఐకెపి ని వార్డు కౌన్సిలర్ వేములకొండ పద్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుడకుడ ప్రజలు తమ వార్డులో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భానోతు సైదులు, రంగయ్య, పిండిగ వెంకన్న, భానోతు నాగరాజు, దివ్య, రేణుక, సువర్ణ, రోజా, సునీత తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత

**కుల్కచర్ల ఎస్సై.అన్వేష్ రెడ్డి**



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల పరిధిలోని ముజాహిద్పూర్ కటింగ్ దగ్గర ఆటోలో రేషన్ బియ్యం తరలిస్తుండగా కులకచర్ల పోలీసులు పట్టుకున్నారు.ఈ సందర్భంగా ఎస్సై.అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి విరుద్ధంగా రేషన్ బియ్యం కొనుగోలు చేసి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ విషయంలో ఎలాంటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఆటో తరలిస్తూ ఉన్న వ్యక్తిని విచారించగా ఆ వ్యక్తి పేరు కడమంచి శ్రీకాంత్ అని తెలపడం జరిగింది.వెంటనే రేషన్ బియ్యాన్ని పోలీస్ స్టేషన్ కి తరలించి, ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# మృతిని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

ప్రజా గొంతుక /ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి/ తుర్కపల్లి




మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన ధ్యానబోయిన ఉప్పలయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు ఐదు రోజుల క్రితం మృతి చెందారు. మృతిని కుటుంబానికి కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి గౌడ్ జ్ఞాపకార్థంగా అతని కుమారుడు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ శనివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు,గ్రామస్థులు, కుటుంబ సభ్యులు, దేవరుప్పల బాలయ్య, ఐలయ్య,ధ్యాన బోయిన నర్సయ్య,మల్లేశం, బొందయ్య,వెంకటేశం, యాకుబ్,ఉపేందర్,రమేష్, నర్సింలు,నవీన్,ప్రవీణ్,మహేష్, సుధాకర్,శేఖర్,గాజె సత్తయ్య,యాదగిరి, మల్లేశం,ప్రవీణ్,గువ్వ సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగులకు అండగా ఉంటాం

నిరసనలో మద్దతూ తెలుపుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్న మారుతీ కిరణ్ బూనేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అరెస్టులు చేసినా,ఎందరిని ఆపాలని చూసినా గ్రూప్స్ అభ్యర్థులకు న్యాయం జరిగేదాకా మా పోరాటం ఆగదు బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి




కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరుద్యోగులకు అండగా నిరసన తెలుపుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ని పోలీసులు అరెస్టు చేసిన ఎలాంటి భయభ్రాంతులకు లోనుకాకుండా మద్దతూ అండగా ఉన్నారు.ఈ సందర్భంగా మారుతీ కిరణ్ బూనేటి మాట్లాడుతూ ఇలాంటి అరెస్టులతో బిజెపి పోరాటాలను అడ్డుకోలేరని హెచ్చరించారు.ఎన్ని అరెస్టులు, లాఠీ ఛార్జ్ లు చేసినా బిజెపి నిరుద్యోగుల పక్షాన ఎల్లప్పుడూ పోరాటం ఆపదని అన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టులు,లాఠీ ఛార్జిలు ఆపకపోతే బిజెపి ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ఎస్సీ ఉపకులాల వర్గీకరణ వెంటనే జరపాలి: టిపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్

**ప్రజా గొంతుక / రాజేంద్రనగర్ ప్రతినిధి**



ఎస్సీ ఉపకులాల వర్గీకరణను వెంటనే పూర్తి చేయాలని టిపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్ డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీని కలిసిన నరేందర్, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ పూర్తికాకపోతే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని సూచించారు.రాహుల్ గాంధీకి సమర్పించిన వినతి పత్రంలో, ఉపకులాల వర్గీకరణ వల్ల ఎస్సీ సంఘానికి చెందిన పలు వర్గాలకు సమానమైన ప్రయోజనాలు అందుతాయని, ఇందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని నరేందర్ విజ్ఞప్తి చేశారు.నరేందర్ తన ప్రసంగంలో పేర్కొన్నట్టుగా, "దేశవ్యాప్తంగా ఎస్సీ ఉపకులాల వర్గీకరణ లేని కారణంగా అర్హులైన ఎందరో ప్రభుత్వ ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. రిజర్వేషన్లు అందరికీ సమానంగా లభించాలి, అప్పుడు మాత్రమే ఎస్సీ రిజర్వేషన్లకు అసలైన అర్థం ఉంటుంది."జలపల్లి నరేందర్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ల విధానం వెనుకబడిన జాతుల అభివృద్ధి కోసం అని, రిజర్వేషన్లను సమానంగా అమలు చేసినప్పుడే రాజ్యాంగ సార్థకత అనుభవం ఉంటుందని అన్నారు.

# సభనువిజయవంతంచేసినప్రతిఒక్కరికిపే రుపేరునా ధన్యవాదాలు.



జిల్లా గ్రంథాలయ సంస్థ నూతనచైర్మన్,నీలి.శ్రీనివాసులు.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

అక్టోబర్18.2024న,గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణవేణిచౌక్,లోనిర్వహించినజిల్లాగ్రంథాలయచైర్మన్,ప్రమాణస్వీకారం (నీలి శ్రీనివాసులు జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రమాణస్వీకారం)మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్రరవాణా, బీసీ సంక్షేమశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఏఐసీసీకార్యదర్శి,మాజీ ఎమ్మెల్యేసంపత్,కుమార్,మాజీజడ్పీచైర్,పర్సన్,గద్వాలనియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరితా తిరుపతయ్య, మున్సిపల్ చైర్మన్ బి ఎస్ కేశవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంజిపేట.శంకర్,అదేవిధంగా ఈ కార్యక్రమానికి విచ్చేసినన్నుఆశీర్వదించి విజయవంతం చేసిన అన్నిమండలాలకాంగ్రెస్ పార్టీనాయకులకు,ముఖ్యులకు,మిత్రులకు,శ్రేయోభిలాషులకు,అభిమానులకు,జిల్లాప్రజలకుప్రతిఒక్కరికిపేరుపేరునాశిరస్సువంచిధన్యవాదాలుతెలియజేస్తున్నాను.

# ట్రాన్స్ జెండర్లకు స్వయం ఉపాధి రక్షణ పై అవగాహన...

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మరియు అదనపు జిల్లా కలెక్టర్ (స్థానిక సంస్థల) జె. అరుణశ్రీ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారి ఎన్. వేణుగోపాల్ మరియు జిల్లా పర్యవేక్షకులు కె. రాజయ్య జిల్లా సంక్షేమ కార్యాలయం నందు ట్రాన్స్ జెండర్లకు స్వయం ఉపాధి, విద్య, ఆరోగ్య మరియు గృహ సంబంధిత అంశాలపై అవగాహన కల్పిస్తూ జిల్లాలో ట్రాన్స్ జెండర్లకు రక్షణ మరియు సౌకర్యాలు కల్పిస్తామని సూచించారు. అదేవిధంగా జిల్లా మహిళ సాధికారత కేంద్ర బృందం సమాజంలో ట్రాన్స్ జెండర్లు ఎదుర్కుంటున్నటువంటి లింగ వివక్షత పట్ల ఎదుర్కుంటున్న సమస్యలపై, సామాజిక భద్రత, ఆర్థిక నిర్మూలన, స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రత, బ్యాంక్ రుణాలు, జీవిత భీమలు, ఆధార్ కార్డు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రామగుండం సీడీపీవో – ఆర్. అలేఖ్య పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ కె. అనిల్ కుమార్, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ కౌన్సిలర్ సి.హెచ్. సమత, ట్రాన్స్ జెండర్స్ జిల్లా అధ్యక్షురాలు – కామేశ్వరి, కావ్య, సాలోని, లాస్య, అలకనంద, ధరణి దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు కమిటీల ఎంపిక గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి

ఇందిరమ్మ కమిటీలు రాజకీయాలకు అతీతంగా ఎంపిక చేయాలి
సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్
ప్రజా గొంతుక అక్టోబర్ 19 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో శనివారం నాడు పార్టీ కార్యదర్శి వర్గ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు పాల్గొని మాట్లాడుతూ.ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీల ఎంపిక రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామసభల ద్వారా పారదర్శకంగా ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీలు అధికార పార్టీ నాయకుల జోక్యంతో ఎంపిక జరుగుతుందని గ్రామ ప్రజలకు ఎటువంటి సమాచారం లేకుండా ఎంపిక అధికార పార్టీ నాయకుల ఎంపిక చేస్తున్నారని ప్రజల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీలు ఎంపిక లో అధికార పార్టీ నాయకుల ద్వారా ఎంపిక చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఎటువంటి రాజకీయ పార్టీల జోక్యం లేకుండా ఎంపిక జరగాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీల నియామకం తర్వాత గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలను గురించి రాజకీయ జోక్యం లేకుండా లబ్ధిదారుల ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ప్రభుత్వం పై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.మహిళలు సంఘాలకు ప్రోత్సాహం కల్పించి సంఘాలను నిర్మాణాత్మక బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.రోజు రోజుకు మహిళల పై జరుగుతున్న దాడుల ను అరికట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గౌరీ నాగేశ్వరరావు,వూకంటి రవికుమార్,నిమ్మల మధు,గోపగాని లక్ష్మీ నరసయ్య,బైరు ప్రసాద్,రైతు సంఘం నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ధాన్యం కొనుగోలు చేపట్టాలి.. అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్లో ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు శనివారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సుల్తానాబాద్ సర్కిల్ లో ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలో గల 8 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో మొత్తం 57 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, సుల్తానాబాద్ ప్రాంతంలో వరి కోతలు ముందుగా జరిగే నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గన్ని బ్యాగులు ,ప్యాడ్ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని , ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గర పరిసరాలను శుభ్రం చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద టెంట్, త్రాగు నీరు, కుర్చీలు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వర్షాల దృష్ట్యా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. సన్న రకాల ధాన్యం కొనుగోలు వివరాలను టామ్ టామ్ చేయాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర, రైతులు తీసుకురావాల్సిన డాక్యుమెంట్లు వివరాలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. సన్న రకం దాన్యం నాణ్యత వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరిస్తారని అన్నారు. ఏ.ఈ.ఓ టోకెన్ నెంబర్, ధాన్యం రకం వివరాలు, ధాన్యం పరిమాణం, నాణ్యత మొదలగు అంశాల సర్టిఫికెట్ పరిశీలించి కాంటా పెట్టాలని అన్నారు.కోనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హామాలీలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వివరాలను ఆన్ లైన్ లో ఎంటర్ చేసి ట్రాక్ షీట్ జనరేట్ చేయాలని, రైతులకు 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు అవసరం మేర పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, సుల్తానాబాద్ తహసిల్దార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల సర్వే కట్టుదిట్టంగా నిర్వహించాలి... అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



ధర్మారం మండలంలో చేపట్టిన ప్రభుత్వ భూముల సర్వే కట్టుదిట్టంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ధర్మారం మండలంలో జరుగుతున్న ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియను, ఆకస్మికంగా తనిఖీ చేశారు.ధర్మారం మండలం బొమ్మరెడ్డిపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 375 లోని ప్రభుత్వ భూమి 23 ఎకరాల 8 గుంటల సర్వే పనులను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఖిలా వనపర్తి గ్రామంలో ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ పూర్తయిందని, బొమ్మ రెడ్డి పల్లి గ్రామంలో అదనపు బృందాలను ఏర్పాటు చేసి త్వరగా పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కు సూచించారు.ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, ధర్మారం తహసిల్దార్ ఆయూబిద్దున్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి అప్లికేషన్ లు పెండింగ్ ఉండకుండా చూడాలి.. అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :



ధరణి అప్లికేషన్ లు పెండింగ్ ఉండకుండా చూడాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ పాలకుర్తి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాలకుర్తి మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేసి పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. పాలకుర్తి మండలం లో మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సకాలంలో వాటిని జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో తహసిల్దార్ జ్యోతి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో నిరుద్యోగుల పక్షాన పోరాటం,చేస్తాం కేంద్ర మంత్రి బండి సంజయ్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో



అశోక్ నగర్: బీజేవైఎం (భారతీయ యువజన మహాసభ) ఆధ్వర్యంలో నిరుద్యోగుల పక్షాన భారీ పోరాటం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పాల్గొని, నిరుద్యోగులకు వెంటనే సహాయం అందించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు.బండి సంజయ్ వ్యాఖ్యానిస్తూ, "నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రాముఖ్యత ఇవ్వాలి. నిరుద్యోగ యువత ఈ సమయంలో మోసపోయింది మరియు వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో రాజకీయ నాయకులనుంచి నిరాశ నెలకొంది" అని చెప్పారు.ఈ కార్యక్రమంలో, బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్,పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొని, తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వారు తమ హక్కుల కోసం న్యాయంగా పోరాడతామని, ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

# నైపుణ్య శిక్షణతో ఉపాధి గ్యారంటీ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లలో మౌలిక వసతుల కల్పన
ఐటిఐ భవనం రిన్నోవేషన్ పనులకు ప్రతిపాదనలు అందించాలి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





జిల్లాలోని నిరుద్యోగ యువత యువకులకు నైపుణ్య శిక్షణతో గ్యారంటీ ఉపాధి అందించే దిశగా ప్రభుత్వం పటిష్ట కార్యాచరణ అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష టీ వర్క్స్ సీఈఓ జోగేందర్ తో కలిసి పెద్దపల్లి ఐటిఐ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంతకు ముందు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏ.టి.సి కేంద్రాలకు టీ వర్క్స్ అందించే సహకారం, ఏ.టి.సి కోర్సుల ద్వారా మార్కెట్ లో యువతకు అందే ఉపాధి అవకాశాల వివరాలతో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను టీ వర్క్స్ సీఈఓ జోగేందర్ అందించారు.పెద్దపల్లి ఐటిఐ పరిశీలనలో ఏ.టి.సి కేంద్రాలలో ఎన్ని సీట్లు ఇప్పటివరకు భర్తీ అయ్యాయో వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మన పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం మొదటి దశలోనే 2 ఏ.టి.సి కేంద్రాలను మంజూరు చేసిందని, ఇందులో గల 6 కోర్సులకు పదవ తరగతి ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ యువకులు అక్టోబర్ 30 లోపు అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ.టి.సి కోర్సుల ద్వారా యువతకు అందే నైపుణ్యంతో మార్కెట్లో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.ఏ.టి.సి కేంద్రాలలో వివిధ కోర్సులకు సంబంధించి వచ్చిన సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ఐటిఐ రెగ్యులర్ కోర్సుల విద్యార్థుల హాజరు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఐటిఐ భవనం రిన్నోవేషన్ పనులకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. తరగతి గదులలో లీకేజీలు ఉంటే వెంటనే వాటి నివారణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం అడిగితే దాడి చేశారు.

**శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 19:**

**మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామంలో న్యాయం కోసం వెళ్లిన దళిత కుటుంబంపై దాడి చేశారు. స్థానిక శివంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు, చేసి తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డికి ఫిర్యాదు చేశారు.**

# విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు ఘన స్వాగతం.

**శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 19:**

మెదక్ జిల్లా. శివంపేట మండలం, రత్నాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా విధుల్లోకి చేరిన ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో ఉద్యోగం సాధించి పాఠశాలలో చేరిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. అనంతరం తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ తో పాటు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి మండల కేంద్రంలో కేజీబీవీ అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన

చేసిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్
ప్రజగొంతుక కామారెడ్డి. ప్రతినిధి./ఎల్లారెడ్డి. (కరుణాకర్ ).అక్టోబర్ 19.24.



ఎల్లారెడ్డి నియోజకవర్గం కేంద్రం లో 3.25 కోట్ల తో అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని చేపడుతున్నామన్నారు. నియోజకవర్గం లో విద్యార్థులకు ప్రతి పాఠశాలలో అన్నీ మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కాంప్లెక్స్ ను నిర్మిస్తుంది అని దానికి కూడా త్వరలోనే శంకుస్థాపన చేస్తామన్నారు. విద్యార్థులకు విద్యా, క్రీడా రంగాలలో తగిన ప్రోత్సహన్నిస్తామన్నారు.

# మిడ్జిల్ భూ అక్రమాలపై విచారణ చేయండి: జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి లేఖ

**ప్రజా గొంతుక / అక్టోబర్ 19:**



మిడ్జిల్ మండలంలో భూ అక్రమాలపై సీరియస్‌గా స్పందించి, దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిని విజ్ఞప్తి చేశారు. 2007లో జీపీ ప్లాట్లుగా పెట్టి విక్రయించిన భూమిని మళ్లీ వ్యవసాయ భూమిగా చూపిస్తూ రిజిష్టర్ చేయడం అన్యాయమని పేర్కొంటూ, ఈ వివాదాస్పద వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. అక్రమాలకు సహకరించిన అధికారులను చట్టప్రకారం శిక్షించాలన్న ఆయన అభిప్రాయం. అన్యాయ చర్యలపై వెంటనే దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన లేఖలో పేర్కొన్నారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లా అధికార ప్రతినిధి గా గోషిక జగన్

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రానికి చెందిన గోశిక జగన్ (జగదీష్) తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధికార ప్రతినిధిగా నియామకం అయినారు. తెలంగాణ కొరకు అనేక ఉద్యమాలలో పాల్గొని,పోలీస్ కేసులు అయినా కూడా ఎక్కడ బయపడకుండ,తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తింపు పొందిన ఉద్యమకారులు గోషిక జగన్ (జగదీష్).ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కుమ్మరి నల్లగొండ జిల్లా అధికార ప్రతినిధిగా నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ కు ధన్యవాదాలు తెలిపారు. నా మీద నమ్మకంతో నియామకం చేసిన ఫోరం పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమకారుల కోసం తన వంతు కృషి చేస్తానని ప్రభుత్వం చెప్పిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# త్రిఫ్ట్ ఫండ్ కు చేనేత రుణాలకు ముడి పెట్టవద్దు

రాష్ట్ర చేనేత యువజన నాయకులు గుర్రం నవీన్ నేత
ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూరు ( ఎం)



ఆత్మకూరు మండల కేంద్రంలో రాష్ట్ర చేనేత యువజన నాయకులు గుర్రం నవీన్ నేత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం లో చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం సత్వరచర్యలు తీసుకోవాలని కోరారు . చేనేత కార్మికుల దుర్భర పరిస్థితులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికితీసుకెళ్లడంతో ప్రభుత్వం స్పందించి వెంటనే 2017 నుండి ఉన్నటువంటి చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాలు మరియు చేనేత సహకార సంఘాల క్యాష్ క్రెడిట్స్ మాఫీ చేయడం జరిగింది అని వాటి మార్గ దర్శకాలు ఇంకా బ్యాంకులకు రావలసి ఉన్నదని అన్నారు . గత మూడు సంవత్సరాలుగాచేనేత కార్మికులు త్రిఫ్ట్ ఫండ్ స్కీం లో తమ వంతు వాటా జమ చేసుకోవడం జరిగింది.వాటి కాలపరిమితి ఈ సెప్టెంబర్ తో ముగియడంతో అట్టి నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుండడంతోఇదే అదనుగా భావించి బ్యాంక్ అధికారులు చేనేత కార్మికుల వ్యక్తి గత రుణాలను వారికి వచ్చే త్రిఫ్ట్ ఫండ్ నిధుల నుండి తీసుకుంటామని చెబుతున్నారని ఇది మంచి పద్ధతి కాదు అని దీనిని ప్రతి ఒక్క చేనేత కార్మికుడు ముక్త కంఠంతో ఖండించాలని కోరారు . రాష్ట్ర చేనేత కార్మికుల పక్షాన బ్యాంక్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నానని మీరు ఎవరి దగ్గర కూడా పాత బకాయిలను త్రిఫ్ట్ ఫండ్ లో నుంచి తీసుకోవద్దని కోరారు . రాష్ట్ర చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వెంటనే స్పందించి బ్యాంక్ అధికారులతో మాట్లాడి చేనేత కార్మికుల త్రిఫ్ట డబ్బులు వారి చేతికి అందేటట్టు చేయాలని కోరారు . ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా ఉండాలని కోరారు . త్రిఫ్ట పథకాన్ని యధావిధిగా దీపావళి పండుగ రోజు నుంచి కొనసాగించేందుకు అధికారులకు ఆదేశాలు కూడ జారీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు .

# కీసర గుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న మహిళా ఆగోర

**ప్రజాగొంతుక న్యూస్ అక్టోబర్ 19, కీసర.**





మేడ్చల్ జిల్లా, కీసర గుట్ట శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మహిళా అగొర. గర్భాలయంలోని శివలింగానికి చిత బస్వంతో అభిషేకం చేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సంధర్భంగా మహిళా అగోర మాట్లాడుతూ ఇటీవల సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడిలో అమ్మవారి విగ్రహం కొందరు ముర్కులు ధ్వంసం చేయడం జరిగింది. ఆలయంలో చేసిన హెూమంలో పాల్గొని ఒంటి కాలిపై దీక్ష చేసి అమ్మవారు శంతించాలి అని కోరను అని అన్నారు. కొందరు మూర్కులు చేసే చెడు పనులకు మనం భయపడాల్సిన అవసరం లేదు అని అన్నారు. సనాతన ధర్మం కాపాడుకోవడం ప్రతి ఒక్కరి ధర్మం అని అన్నారు. అలాగే ఈ రోజు మా సేవకుల విజ్ఞప్తి మేరకు కీసర గుట్టకు రవడం జరిగింది. ఇక్కడ శివలింగానికి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది అని అన్నారు. లోక కళ్యాణం కోసం నేను హిమాలయాల నుండి బయటకు వచ్చి ఐదు సంవత్సరాలు అవుతుంది అని అన్నారు. అనంతరం గుట్ట పైన ఉన్న కొండ ప్రాంతాలు తిరిగుతూ ఒంటి కాలిపై నిలుచొని స్వామి వారిని ధ్యానించారు.

# వానాకాలం రైతు భరోసా ను ఎగగొట్టటం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమే.

వర్షాకాలానికి రైతు భరోసా పోయినట్లే అని తుమ్మల చేసిన ప్రకటనపై కేటీఆర్ ఆగ్రహం.
వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా వేయాల్సిందేనని కేటీఆర్ డిమాండ్
ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్. 19.అక్టోబర్ 24



కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం చెబుతున్నారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసింది. వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసింది. లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది. రేపు, మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగింది. ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారు. మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదు. సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు వీపు చింతపండు చేస్తారు. ఎద్దు ఏడ్చినా ఏవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు ఉసురు తప్పదు. రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారు. కేసీఆర్ పదివేలు ముష్టి వేస్తున్నాడు...మేము రూ. 15 వేలు ఇస్తామన్న సిఫాయి ఎక్కడ?పేదల కడపు కొట్టి రూ. లక్షా 50 వేల కోట్లతో మూసీ సుందరీకరణకు డబ్బులుంటాయా?మీరుచెప్పినట్లు రైతులకు ఎకరానికి రూ. 7500 ఇచ్చేందుకు పైసలు లేవా?పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను దగా చేశావ్. నీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నావ్. రైతులతో చెలగాటమాడితే మాడి మసి అవక తప్పదు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు...ఇప్పుడు రైతు భరోసాలోనూ దగానే. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందే.లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజాప్రతినిధులను ముట్టడిస్తాం. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది. రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ వదిలేది లేదు.

# కాంట్రాక్టు బేసిస్ అకౌంటెంట్ దరఖాస్తులకు ఆహ్వానం... విద్యాశాఖాధికారి డి.మాధవి

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**

అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ (యు ఆర్ ఎస్) పెద్దపల్లి నందు కాంట్రాక్టు బేసిస్ లో పనిచేయుటకు అకౌంటెంట్ (1) మరియు అసిస్టెంట్ కుక్ (1) మొత్తం రెండు పోస్టులకు గాను అర్హత గల అభ్యర్థుల నుండి తేదీ 21/10/2024 నుండి 23/10/2024 ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ (యు ఆర్ ఎస్) పెద్దపల్లి నందు దరఖాస్తుల స్వీకరించబడును.అకౌంటెంట్ నకు ఓసి రోస్టర్ నెంబర్ (1) కొరకు దరఖాస్తులు స్వీకరించబడును దరఖాస్తుదారులు 25 నుండి 45 సంవత్సరాల వయస్సు కలిగి డిగ్రీ బి .కామ్ (జెనల్ )/బి .కామ్ (కంప్యూటర్స్ ) పిజిడిసిఎ 2 తల్లి కలిగిన పెద్దపల్లి జిల్లా స్థానికత కలిగిన అభ్యర్థులు అర్హులు.అసిస్టెంట్ కుక్ నకు ఎస్సీ రోస్టర్ నెంబర్ (2) కొరకు దరఖాస్తులు స్వీకరించబడును దరఖాస్తుదారులు 25 నుండి 45 సంవత్సరాల వయసు కలిగి పదవ తరగతి పాస్ అయిన వారు మరియు సుమారు ఐదు నుండి ఆరు సంవత్సరాలు ఎక్కువ మందికి వంట చేసిన అనుభవం కలిగిన పెద్దపల్లి జిల్లా స్థానికత కలిగిన అభ్యర్థులు అర్హులు దరఖాస్తు చేసుకోవలసిన స్థలము అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ (యుఆర్ఎస్) పెద్దపల్లి, రంగంపల్లి (బండల్).కావున అభ్యర్థులు బయోడేట తో పాటు జత పరచవలసిన పత్రాలు టెన్త్ /ఇంటర్ /డిగ్రీ/ఒథెర్ సర్టిఫికెట్స్ మరియు ఒకటవ తరగతి నుంచి టెన్త్/ ఇంటర్/ డిగ్రీ /స్టడీ సర్టిఫికెట్స్ లేదా లోకల్ కాండిడేట్ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రము, ఆధార్ కార్డు జిరాక్స్, ఎక్స్పరియన్స్ సర్టిఫికెట్ సమర్పించ వలసి యుండునని జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి ఒక ప్రకటనలో తెలియచేసినారు.

# కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలైన ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో శనివారం బ్యాంకర్లతో కేంద్ర ప్రభుత్వ బీమా పథకాల నమోదు, ఎస్టీ, ఎస్సి కార్పొరేషన్ రుణాల పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. ఇవి చాలా ముఖ్యమైన పథకాలని, బ్యాంకర్లు అందరూ సీరియస్ గా ద్రుష్టి సారించాలని సూచించారు. బ్యాంకు ఖాతాలు ఉన్న వారంతా ఈ బీమా పథకాలకు అర్హులేనని, వారందరికీ ఈ బీమా పథకాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఖాతాదారు ఇంటికి వెళ్లి వారికి ఈ బీమా పథకాలను వివరించి, నమోదు చేసుకునేలా చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతిలో పంచాయతి కార్యదర్శితో సమన్వయం చేసుకుని ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకానికి కేవలం సంవత్సరానికి రూ.430 కడితే రూ.2 లక్షల జీవిత భీమా వస్తుందని, అదే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకంలో సంవత్సరానికి కేవలం రూ.20 చెల్లిస్తే ప్రమాదం జరిగినప్పుడు పాక్షిక అంగవైకల్యం ఏర్పడితే రూ.లక్ష, శాశ్వత అంగ వైకల్యం ఏర్పడితే రూ.2 లక్షల భీమా వస్తుందని అవగాహన కల్పించాలన్నారు. అయితే, బ్యాంకర్లు స్పందిస్తూ ఇప్పటికే ఈ ప్రక్రియ ప్రారంభించామని బదులిచ్చారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాల గురించి మాట్లాడుతూ 2018-19 లో స్వయం ఉపాధి కొరకు ఎస్సీ శాఖ ద్వారా మంజూరు అయిన 58 సబ్సిడీ రుణాలు గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాలు ఏంటని బ్యాంకర్లను, ఎస్సీ కార్పొరేషన్ ఈడీని ప్రశ్నించారు. ఆయా రుణాలు వేగంగా గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారుని వారీగా రుణం గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాలు తెలుసుకుని బ్యాంకర్లతో కలిసి పరిష్కారం దిశగా పని చేయాలన్నారు. డ్యూయల్ అకౌంట్ తెరవని లబ్ధిదారునికి వెంట ఉండి అకౌంట్ ఓపెన్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజనుల ఆర్థికాభ్యున్నతికి 80 శాతం రాయితీపై ప్రభుత్వం ఏటా ట్రైకార్ (ట్రైబల్ కార్పొరేషన్) రుణాలు కేటాయిస్తుందని, అందులోభాగంగా జిల్లాలో ఇంకా పెండింగ్ లో ఉన్న రుణాలను గ్రౌండింగ్ చేయించే విధంగా దగ్గరుండి చర్యలు తీసుకోవాలని గిరిజన శాఖ అధికారిని ఆదేశించారు.పీఎంఈజీపీ రుణాలను యువత వినియోగించుకోవాలిప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ) కింద నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి, స్థిర ఆదాయం వచ్చే నూతన యూనిట్లను స్థాపించి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రాధాన్య రంగాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. యువత ఎవరైనా సేవా, పరిశ్రమిక రంగంలో రాణించేందుకు ఆసక్తి ఉంటే పీఎంఈజీపీ పథకాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పీఎంఈజీపీ కార్యక్రమం కింద అర్హులైన వారు వివిధ రకాల వ్యాపార యూనిట్లు పెట్టేవారికి గ్రామీణ 35శాతం వరకు సబ్సిడీ అందుతుందని చెప్పారు. లిఎవరైనా యూనిట్లు పెట్టడానికి సిద్ధంగా ఉంటే జిల్లా కలెక్టరేట్ లోని ఇండస్ట్రీస్ శాఖ అధికారి నగేష్ (8332904444) ను లేదా లీడ్ బ్యాంకు మేనేజర్ సంప్రదించాలని సూచించారు.సమావేశంలో డీఆర్డీవో పీడీ ఉమాదేవి, గిరిజన శాఖ అధికారి సుషిత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లిఖార్జున్, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, ఇండస్ట్రీస్ ప్రమోషన్ ఆఫీసర్ నగేష్, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సహాయ ఉపకరణములను ఉచితముగా పంపిణీ...

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



పెద్దపల్లి జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణములను ఉచితముగా పంపిణీ చేయుటకు గాను జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు, దివ్యాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ మరియు అలింకో సంస్థ ద్వారా నిర్వహిస్తున్న ప్రత్యేక నిర్ధారణ శిభిరములుఅ) శిభిరాల వివరములుతేది శిభిరము నిర్వహించు ప్రదేశమ ఏ ప్రాంతాల వారికి05-11-2024 వ్యవసాయ మార్కెట్ యార్డ్ %-% పెద్దపల్లి పెద్దపల్లి మున్సిపాలిటీ – రూరల్, సుల్తానాబాద్, జూలపల్లి, ఎలిగెడ్, ధర్మారం, కాల్వ శ్రీరాంపూర్ – ఓదేల06-11-2024 ఎంపీడీఓ కార్యాలయ అవరణం %-% మంథని మంథని మున్సిపాలిటీ – రూరల్, ముత్తారం (మంథని), రామగిరి, కమాన్ పూర్, 07-11-2024 ఆర్.జి –%×%, కమ్యూనిటీ హాల్, జి.యం సింగరేణి కార్యాలయం, గోదావరిఖని రామగుండం, , అంతర్గంఆ) శిభిరములో పొందే సదుపాయాలు మరియు అర్హతలు ఏ రకమైన దివ్యాంగులకు పొందే సదుపాయాలు అర్హతలు – తీసుకొని రావాల్సిన పత్రాలుశారీరక దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటేడ్ ట్రైసైకిల్, మూడు చక్రాల రిక్షా, వీల్ చేర్, చంక కర్రలు, చేతి కర్రలు మొదలగునవి. బ్యాటరీ ఆపరేటేడ్ ట్రైసైకిల్ పొందుటకు గాను కనీసం 80% శారీరక వైకల్య శాతం కలిగి ఉండి కాళ్ళు తీవ్రమైన వైకల్యంతో ఉండి చేతులు సాధారనముగా ఉన్న దివ్యాంగులు అర్హులు. ఇతరా సహాయ ఉపకరణాలకు వైకల్య శాతం కనీసం 40% లేదా ఆపై తప్పని సరి ఉండవలెను.యు డి ఐ డి కార్డు లేదా యు డి ఐ డి కార్డు నమోదు రసీదు జిరాక్సు ప్రతి. సదరం వైద్య ధ్రువపత్రము/ జిల్లా మెడికల్ బోర్డు లేదా అప్పిల్లేట్ మెడికల్ బోర్డు వారు జారీచేసిన వైద్య దృవీకరణ పత్రము జిరాక్సు ప్రతి.ఆదార్ కార్డు , కార్డు జిరాక్సు ప్రతిసంబందిత తహసీల్దారు చే పొందిన ఆదాయ ధృవపత్రము జిరాక్సు, గ్రామీణ ప్రాంతాలలో ఆదాయం రూ.1,50,000/– మరియు పట్టణప్రాంతాలలో రూ. 2,50,000/– కంటే ఎక్కువ ఉండరాదు. దరఖాస్తుదారుని యొక్క వయస్సు 16 సంవత్సరాల కంటే తక్కువ ఉండకూడదు.వైకల్యం కనపడే విధంగా ఉన్న ఫోటోలు (ఒక్కొక్క దరఖాస్తుకు 2 చొప్పున)బదిరులకు (మూగ మరియు చెవిటి) శ్రవణ యంత్రాలు (హియరింగ్ ఎయిడ్స్) అందులకు అందులకు ప్రత్యేక మొబైల్ ఫోన్లు,అందుల చేతి కర్రలు మొదలగునవి మానసిక దివ్యాంగులకుప్రత్యేక మానసిక దివ్యాంగుల కిట్ మొదలగునవి .కావున పైన తెలిపిన సూచనల మేరకు సహాయ ఉపకరణములు పొందగోరు దివ్యాంగులు వారి వారి ధృవపత్రములతో పైన తెలిపిన తేదీలలో మరియు శిభిరము నిర్వహించు ప్రదేశములలో ఉదయం: 9:00 గం.ల నుండి సాయంత్రం 5:00 గం.ల లోపు హాజరు కాగలరు.ముఖ్య గమనికఈ క్యాంప్ లో హాజరు అయ్యేవారు తప్పనీసరిగా సదరం సర్టిఫికెట్ తో పాటు యు డి ఐ డి కార్డు ఉండాలి కావున లేని వారు ఆన్లైన్ సెంటర్ లో అప్లై చేసినా రిసీప్ట్ అయిన తీసుకొని రావాలి, కావున ఇది గమనించి ప్రతి ఒక్కరూ యు డి ఐ డి కార్డు తో క్యాంప్ కి రాగలరు.గత 3 సంవత్సరాల కాలములో శాఖ ద్వారా పైన తెలిపిన ఏరకమైన సహాయ ఉపకరణాలు పొందిన యెడల వారికి ప్రాదాన్యత ఇవ్వబడదు.5, 6 తేదీలలో హాజరు కాని దివ్యాంగులు 07వ తేదీన ఆర్ జి–%×%, సింగరేణి కమ్యూనిటీ హాల్, జి.యం కార్యాలయం, గోదావరిఖని నందు నిర్వహించే శిభిరానికి హాజరుకావచ్చును.క్యాంపు నిర్వహించు ప్రదేశాలుతేదీ: 05-11-2024స్థలం: వ్యవసాయ మార్కెట్ యార్డ్ %–% పెద్దపల్లి (పెద్దపల్లి రూరల్, సుల్తానాబాద్, జూలపల్లి, ఎలిగెడ్, కాల్వ శ్రీరాంపూర్ – ఓదేల (ప్రాంతాల వారికి) తేదీ:06-11-2024స్థలం: ఎంపీడీఓ కార్యాలయ అవరణం %–% మంథని(ముత్తారం (మంథని), రామగిరి, పూర్, మంథని (ప్రాంతాల వారికి)తేదీ:07-11-2024స్థలం: ఆర్ జి–%×%, కమ్యూనిటీ హాల్, జి.యం కార్యాలయం పక్కన, గోదావరిఖని(రామగుండం, పాలకుర్తి, అంతర్గం (ప్రాంతాల వారికి)ఇట్టి శిబిరమునకు ఆసక్తి గల దివ్యాంగులకు వారి సదరము ద్వారా పొందిన దృవీకరణ పత్రము, ఇటివల పొందిన అదాయ దృవీకరణ పత్రము, ఆధార్ కార్డు మరియు యూనిక్ ఐ.డి. కార్డు (యు.డి.ఐ.డి. కార్డు) తప్పక తీసుకొని రాగలరు. క్యాంపు ఉదయం 09.00ని. నుండి సా. 5.00ని. వరకు నిర్వహించబడును. కావున దివ్యాంగులు ఇట్టి అవకశమును సద్వినియెగపరుచుకోగలరుఇతర వివరాలకు సంప్రదించవల్సిన ఫోన్ నెం. 9440852495, 7013755418 ముఖ్యగమనికయూనిక్ ఐ.డి. కార్డు (యు.డి.ఐ.డి. కార్డు) లేని వారు అంతర్జాలములో(%ట్టీజూం://ఞఞఞ.ంఖుఱష్ట్రీఖఎఊఅఱఊఱ్‌ీ.ర్ణశీఙ.ఱఅ%/) యు.డి.ఐ.డి. కార్డు దరఖాస్తు చేసుకొని రశీదు తమ వెంట తీసుకొనిరాగలరని తెలియనైనది.

## మద్దికుంట లో పంటలను పరిశీలించిన ఏ.డి.ఏ రత్న.



ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్. అక్టోబర్ 19.24.

రైతులు వేసిన వివిధ రకాల పంటలను ఎల్లారెడ్డి డివిజన్ ఏ.డి.ఏ శనివారం పరిశీలించారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కంది పత్తి వివిధ రకాల పంటలలో వచ్చు చీడ పీడల యాజమాన్యం నివారణ పద్ధతుల గురించి రైతులకు తెలిపారు.

## నూతన హార్వెస్టర్ ని ప్రారంభించిన వట్టె జానయ్య యాదవ్



**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**

పెన్ పహాడ్ మండల పరిధిలోని చీదెళ్ల గ్రామానికి చెందిన ఆవుల కనకయ్య నూతన హార్వెస్టర్ ని శనివారం ప్రారంభించిన ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్, ఈ కార్యక్రమం లో మోదుగు నర్సిరెడ్డి,వరికల్లు సైదులు, జాల నాగరాజు,వేణు,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి అధికారులందరూ బాధ్యతగా కృషి చేయాలి

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్........**

**వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక**





నేరం చేసిన వారికి న్యాయస్థానంలో కఠినంగా శిక్ష పడినప్పుడే నేరాలు తగ్గుముఖం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందిని సన్మానించి, ప్రశంసా పత్రాలు,రివార్డులు.జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం.నేర విచారణ మరింత సమర్ధవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీసు అధికారులంతా సమర్ధవంతంగా పని చేయాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.ఈ నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులందరూ న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం జిల్లాలోని ఆయా పోలీస్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను క్షుప్తంగా పరిశీలన చేశారు. శాస్త్రసాంకేతిక ఆధారాలతో పకడ్బందీగా నేరాల్లో దర్యాప్తు చేసినప్పుడు అలాంటి దర్యాప్తును న్యాయస్థానాలు నమ్ముతాయని, నిందితులు చట్టం నుండి తప్పించుకోకుండా కఠిన శిక్షలు పడతాయని తెలిపారు, అలాంటప్పుడు నేరస్తుల్లో భయం పుడుతుందని,నేరం చేస్తే శిక్ష పడుతుందనే భయం నేరస్తులకు ఏర్పడుతుందని తెలిపారు.జిల్లాలో అన్ని పోలీస్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయి,గుట్కా,మట్కా లాంటి నిషేధిత వస్తువుల రవాణాకు పాల్పడే వ్యక్తులపై నిరంతర నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం వారిపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. దొంగతనం కేసులలో నేరస్తులను పట్టుకొని చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. జిల్లా ప్రజలు సైబర్ క్రైమ్స్ బారినపడకుండా ఎప్పటికప్పుడు వారికి అవగాహన కల్పించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. అదేవిధంగా శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో కూడా ప్రజలలో పోలీసుశాఖపై మరింత నమ్మకం పెరిగేలా బాధ్యతగా విధులను నిర్వర్తించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. వర్టికల్స్ విధానంతో పోలీసులకు ఆయా విభాగాల్లో అప్పగించిన బాధ్యతను కచ్చితంగా అమలు చేయడానికి కృషి చేయాలని తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలలో . పర్యటించి ప్రజలకు సీసీ కెమెరాల గురించి అవగాహన, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. జిల్లాల, నేరాలు తగ్గుముఖం పట్టడానికి పరోక్షంగా సహకరించిన,పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతిభను గుర్తించిన ఎస్పీ ప్రతిభ కనబరిచిన విజేతలకు, ప్రతి ఒక్కరికి పేరు పేరునా,వారు చేసిన సేవలను కొనియాడుతూ, అభినందిస్తూ ప్రశంసా పత్రాలు, రివార్డులను, అందజేశారు,ప్రశంసా పత్రం,రివార్డులు అందుకున్న పోలీసు అధికారులు సిబ్బంది 1) సి సి ఎస్, సిఐ,రవిపాల్2)కొత్తకోట ఎస్సై, మంజునాథ్ రెడ్డి ఎస్సై,హరి ప్రసాద్ రెడ్డి 4) డి సి ఆర్ బి, ఎస్సై, రవిప్రకాష్ 5) శ్రీరంగాపూర్ ఎస్సై, రామకృష్ణ 6)– సంజీవయ్య– హెడ్ కానిస్టేబుల్ వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ 7) జి 'మురళికృష్ణ పి సి–2333 ఐటి కోర్ కానిస్టేబుల్ 8) రాంగోపాల్ వర్మ పి స్– కానిస్టేబుల్ పానగల్ పోలీస్ స్టేషన్ 9) స్వామి పిస్–3199 సిసిఎస్, కానిస్టేబుల్.ఈ నేర సమీక్ష సమావేశంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ, రాందాస్ తేజావత్, వనపర్తి డిఎస్పివెంకటేశ్వరరావు ,డిసిఆర్బి డిఎస్పి, కృష్ణ కిషోర్, సైబర్ క్రైమ్ డిఎస్పి, రత్నం, వనపర్తి సిఐ, నాగభూషణ్ రావు, ఆత్మకూర్ సిఐ శివకుమార్,మరియు జిల్లాలోని ఎస్సైలు పోలీసు సిబ్బంది ఉన్నారు.

## చిందు యక్షగాన కళాకారులను విస్మసించిన ప్రభుత్వం

**ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూరు ( ఎం)**



ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని జె ఎస్ ఏ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో చిందు యక్షగాన కళాకారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంతరించిపోతున్న చిందు యక్షగానకలను కాపాడాలని ఆవేదన వ్యక్తం చేశారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నారా చంద్రబాబు నాయుడు అలాగే వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో యక్షగాన కలలకు పెద్దపీట వేశారు,తెలంగాణ వచ్చిన తర్వాత బతుకులు మారుతాయి అని ఆశతో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు నిరాశే మిగిలింది,తాతల కాలం నుండి కలలేనమ్ముకొని జీవిస్తున్న యక్షగాన కాలలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తుంది, వ్యవసాయం చేసుకోవడానికి భూమి లేదు ఉండడానికి ఇండ్లు కూడా సరిగ్గా లేవు ఉద్యోగాలు లేవు రిజర్వేషన్ లో గుర్తింపు లేదు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమగ్ర సర్వే చేయించి సరైన నిర్ణయం తీసుకొని సమషిత స్థానం కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేశారు,అనంతరం నూతనంగా మండల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా గడ్డం రామ నరసయ్య ఉపాధ్యక్షులుగా గడ్డం ధనంజయ్ ప్రధాన కార్యదర్శిగా గడ్డం నాగరాజు గౌరవ అధ్యక్షులుగా గడ్డం రాజలింగం వెంకటయ్య చంద్రమౌళి నరేందర్ శ్యామసుందర్ రాంబాబు నరేష్ లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో సుదర్శనం యాదగిరి,స్వామి,వెంకటాద్రి, ముత్తిలింగం,నాగభూషణం రాములు,సుధాకర్,వెంకట రాములు,శ్రీనివాస్,బిక్షపతి, చక్రపాణి,నరేష్,నాగేష్,గణేష్, మహేష్,ప్రవీణ్,రమేష్, అమరేందర్,మోహన్ బాబు, సాయికుమార్,శౌరి తదితరులు పాల్గొన్నారు,

## ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన కిషన్



**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :**

పొత్కపల్లి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న 1989 వ బ్యాచ్ కి చెందిన హనుమండ్ల కిషన్ కు శనివారం ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొందారు ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ చేతుల మీదుగా ఎఎస్ఐ పదోన్నతి చిహ్నాంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏ ఎస్ ఐ కిషన్ మాట్లాడుతూ,, పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరిగిందని హెడ్ కానిస్టేబుల్ గా అనేక సేవలు అనేక కేసులు సేవించడం వల్లనే నాకు ఈ అవకాశం వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ రెడ్డి స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామ శాఖ అధ్యక్షుడికి పరామర్శ

ప్రజా గొంతుక డెస్క్ జనగామ నియోజకవర్గం, బచ్చన్న పేట మండలం వీఎస్ నగర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, నక్కల పిట్టల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాలియ చిట్టి బాబు, భార్య కాలియ శాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి శనివారం అక్కడికి చేరుకొని శాంతమ్మ చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించారు. అనంతరం కాలియ చిట్టి బాబుతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు...అనంతరం తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచులు కోనేటి స్వామి, ముసిని సునీత రాజు గౌడ్, వడ్డేపల్లి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ బి. నాగజ్యోతి కృష్ణంరాజు, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దూడల కనకయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బి చంద్ర రెడ్డి, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు చల్ల శ్రీనివాస్ రెడ్డి, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి, తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## రైతు లకు రైతు భరోసా పథకం ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం



ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలంగతంలో ఇప్పటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రైతులకు రెండు పంటలకు రైతు బందు పథకం ఇవ్వడం జరుగుతుంది మూడు పంటలకు ఎందుకు ఇవ్వరు అన్ని మాట్లాడం జరిగింది. అప్పటి మాట్లాడిన మాటలు గుర్తు చేస్తూ బచ్చన్నపేట బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి మరియు గందమల్ల నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు మాట్లాడుతూ ఈ వర్షాకాలం సీజన్ పంటకు రైతు భరోసా ఇవ్వలేం అనడం చాలా విడ్డూరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెంటనే రైతులకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలి. కేసీఆర్ ప్రవేశపెట్టినటువంటి అప్పటి రైతుబంధు పథకాన్ని ప్రారంభించినప్పటి ఏ సీజన్లో కూడా రైతు బందు రైతు బీమా పథకం ఆపలేదు అని అన్నారు.

## రైతన్న పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి

### వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంప్రజా ప్రభుత్వంలో ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్వేత వెంకన్న అన్నారు. బచ్చన్నపేట మండలం కోడవటూర్ గ్రామంలో గ్రామంలో ఏర్పాటు చేసిన ధ్యానం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ ఇచ్చిన మాట మీద నిలబడి రైతుల కోసం రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు,రైతులు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. క్వింటాలుకు ఏ



గ్రేడ్ ధాన్యం రూ. 2320, బీ గ్రేడ్ ధాన్యం రూ. 2300, సన్న ధాన్యముకు 2800 రేటును నిర్ణయించిందన్నారు.రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యతగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, మాసాపేట రవీందర్ రెడ్డి , ఎండి మసూద్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, మట్టి బాలరాజు ,నీల రమేష్ ,తిరుపతిరెడ్డి, మైపాల్ రెడ్డి, యువ నాయకుడు ఎద్దు హరీష్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

### పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్వేతా వెంకట్ చారి

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం



రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని , కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న అన్నారు. శనివారం జనగామ జిల్లాలోని బచ్చన్నపేట మండలం, కొడవటూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ను ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ శ్వేత వెంకట చారి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో రైతులకు మద్దతు ధర అందిస్తూ ఏ గ్రేడ్ కు 2320, బి గ్రేడ్ కు 2300 ,సన్న రకం వడ్లకు 2800 ప్రభుత్వం నిర్ణయించిందని, దళారులకు వడ్లు అమ్మవద్దని, కొనుగోలు సెంటర్ లో వడ్లు అమ్ముకోవాలని, 48 గంటలలో డబ్బులు అకౌంట్ లో పడతాయని తెలియజేశారు. డి ఆర్ డి ఏ అడిషనల్ డి ఆర్ డి ఓ బోనగిరి శ్రీనివాస్ , డిపిఎం వినత, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ , ఏపిఎం నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, చల్ల శ్రీనివాస్ రెడ్డి, మాసాపేట రవీందర్ రెడ్డి, ఈదుల కంటి ప్రతాప్ రెడ్డి, ఆముదాల మల్లారెడ్డి వడ్డేపల్లి మల్లారెడ్డి, ఎండి మసూద్,అల్వాల ఎల్లయ్య, నిమ్మ కరుణాకర్ రెడ్డి, ఎద్దు హరీష్, జ్యోతి భాస్కర్, నీల రమేష్, మట్టి బాలరాజు, కృష్ణవేణి సీసీ లు సత్యనారాయణ విజయలక్ష్మి ,తిరుపతమ్మ, నరసింహులు, పంచాయతీ కార్యదర్శి రూప చైతన్య కొనుగోలు కమిటీ నిర్వాహకులు గంగం వాని బండ నిర్మల మహేశ్వరి మహిళా సంఘాల ప్రతినిధులు రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల జర్నలిస్టుల రాష్ట్ర కోఆర్డినేటర్ గా చర్లపల్లి సురేష్ గౌడ్

**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :**

ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన చర్లపల్లి సురేష్ గౌడ్ ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జర్నలిస్టుల విభాగము రాష్ట్ర కోఆర్డినేటర్ గానియమిస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ప్రకటించడం జరిగిందిఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ కి గుండేటి ఐలయ్య కి కృతజ్ఞతలు తెలిపారు.



## ఎమ్మెల్యే విజయ రమణారావు కు పాలాభిషేకం..

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:




ఓదెల మండలంలోని రూపు నారాయణపేట నుండి ఇందుర్తి వరకు రెండు కోట్లతో బీటి రోడ్డు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా రూపు నారాయణపేట గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం గ్రామ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ,,గ్రామాల అభివృద్ధి దాత ఎమ్మెల్యే విజ్జన్న గెలిచినప్పటినుండి అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా. గ్రామాల అభివృద్ధి కి కృషి చేస్తున్న విజయ రమణారావుకు ఓదెల మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. గత పది సంవత్సరాలు ఓదెల మండలం అభివృద్ధికి నోచుకోలేదని ఎమ్మెల్యే విజ్జన్న గెలిచినప్పటినుండి అభివృద్ధికి కృషి చేస్తున్నాడని స్వతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు మారుమూల గ్రామాలైన శనకొండ.గొల్లపల్లి. రూప్ నారాయణపేట చిన్న చిన్న గ్రామాలు వెనకబడి ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే విజయ రమణారావు ఎమ్మెల్యే అయినా తర్వాత ఇలాంటి గ్రామాలను ప్రపంచానికి తెలియజేయడం కోసం ఎమ్మెల్యే అనేక ప్రణాళిక సిద్ధం చేస్తున్నాడని ప్రతి పల్లెకు ప్రతి గ్రామానికి లింకు రోడ్లు ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తున్నారని బాయమ్మ పల్లె నుండి జీలకుంట వరకు వయా భీమర పల్లె పందిళ్ల వరకు కొమిర భీమరపల్లె నుండి మల్లికార్జున ఆలయం వరకు ఓదెల డి 86 కెనాల్ నుండి జీలకుంట రోడ్డు వరకు కెనాల్ మీద రోడ్డు నిర్మాణం చేయడం అదేవిధంగా 22 గ్రామాల లింకు రోడ్లు నిర్మాణాలు చేసి మండలాన్ని ఒక ఆదర్శవంతమైన మండలంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే ఉన్నారని తప్పకుండా ఎమ్మెల్యే విజయ రమణారావు ఆలోచనలకు తగ్గట్టుగా మనమందరం ఎమ్మెల్యేకు సహకరించి మన గ్రామాలను అభివృద్ధి చేసుకోవడం కోసం మన వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు. మూల ప్రేమ్ సాగర్ రెడ్డి.సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి. మాజీ సర్పంచ్ అంకం రమేష్. మాజీ ఎంపిటిసి నీర్ల శ్రీనివాస్. సింగిల్ విండో డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్ గౌడ్.నాయకులు పడాల రాజు. కంకణాల భాస్కర్ రెడ్డి. రెడ్డి రజనీకాంత్. కట్కూరు సమ్మిరెడ్డి. మాజీ ఎంపిటిసి రాగిడి రవీందర్ రెడ్డి. రాపర్తి మల్లేష్. జక్కుల వెంకటస్వామి ఆజక రవి. గుర్రం రాములు జిలక .సంతు అరెల్లి కృష్ణ వెంకటేష్ తోపాటు. వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కేజీబీవీ,అంగన్వాడి లను సందర్శించిన...

### రాష్ట్ర మహిళా కమిషనర్ నెంబర్స్ కటారి రేవతి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :ఓదెల మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ పాఠశాలలో అలాగే అంగన్వాడి కేంద్రంలో శనివారం రాష్ట్ర మహిళా కమిషనర్ నెంబర్స్ కటారి రేవతి,ఎస్ లక్ష్మి లు ఆకస్మికంగా సందర్శించినారు సందర్భంగా కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న సౌకర్యాల గురించి కిచెన్ రూమ్ సందర్శించి భోజన వసతులు ఎలా ఉన్నాయి వారికి పోషక ఆహారం అలాగే వారు ఎలా చదువుతున్నారు పాఠశాల పర్యావరణం విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని మహిళా శక్తి ఉన్నత స్థాయికి ఎదగాలంటే కష్టపడి ఉన్నత చదువులు చదవాలని సూచించారు అనంతరం ఓదెల తారకరామ కాలనీ అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి చిన్న పిల్లలకు అన్న ప్రసాదాలను చేయించి అలాగే గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేసినాను అలాగే చిన్న పిల్లలు ఆడే ఆట వస్తువులను పరిశీలించారు పిల్లల ఎదుగుదలకు పోషక ఆహారం తీసుకునేలా చూడాలని వారు తెలిపినారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్స్ కటారి రేవతి రావు, ఎస్ లక్ష్మి వారి వెంట మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ అంగన్వాడి సూపర్వైజర్ ఉమాదేవి, ఎస్ ఓ జ్యోతి అంగన్వాడీ టీచర్ లు పిట్టల ఉమా, స్వరూప ఉపాధ్యాయురాలు ఆయాలు పాల్గొన్నారు.



# పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది...

## పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన 06 మంది అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్ లు, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

# సోషల్ మీడియాదే పై చేయి..

## సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ పెట్టెం నవీన్ కుమార్




ప్రజా గొంతుక /జనగామ ఎన్నికల్లో సోషల్ మీడియాదే పై చేయి అని సోషల్



మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ పెట్టెం నవీన్ కుమార్ అన్నారు. హైదరాబాదులోని గాంధీభవన్ లో రాష్ట్ర సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ల జిల్లా రాష్ట్ర కోఆర్డినేటర్ల సమావేశాము జరగగా రాష్ట్రకోఆర్డినేటర్ పెట్టెం నవీన్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని సోషల్ మీడియా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో సోషల్ మీడియా ముందుండాలని పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలియజేశారు . డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం సమావేశంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దాసరి క్రాంతి కుమార్ అధ్యక్షతన జనగామ నియోజకవర్గంలోని జనగామ మండల కోఆర్డినేటర్ రెడ్డబోయిన మహేష్, చేర్యాల మండల కోఆర్డినేటర్ అందే నాని బాబు, కొమురవెల్లి మండల కన్వీనర్ చింతల రమేష్,నవాజ్ గౌండ్ల శ్రీనివాస్, రాకేష్ పాల్గొన్నారు.

# విలేకరిపై దాడి అమానుషం. పాత్రికేయ సంఘాలు



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో విలేఖరి సుదర్శన్ పై దుండగులు మారనాయుధాలతో దాడి చేయడం అమానుషమని కొత్తగూడెం పాత్రికేయ సంఘాలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పాత్రికేయులు తీవ్రంగా ఖండించారు. సుదర్శన్ పై దాడిని నిరసిస్తూ దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పాత్రికేయ సంఘాలు పాత్రికేయులు శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సుదర్శన్ పై దాడి జరిగిన కొన్ని గంటల్లోనే నిందితులను అరెస్టు చేసినందుకు. ఎస్పీ చొరవ తీసుకున్నందుకు పాత్రికేయులు ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ పాత్రికేయులతో మాట్లాడారు. ఇటువంటి సంఘటనలు మునుముందు పునరావృత్తం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని పాత్రికేయులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా పాత్రికేయులు విధి నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ఎవరైనా దాడి చేసే అవకాశాలు ఉన్న వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లలో సమాచారం ఇవ్వాలని పాత్రికేయులకు సూచించారు. ఎస్పీని కలిసి వినతి పత్రం అందించారు, ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు వివిధ పాత్రికేయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# 7500 అన్నారు జాడలేదు..



## బచ్చన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి జావిద్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం రైతులకు రైతు భరోసా పథకం కింద అందించే పెట్టుబడి సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరిచిందని, తద్వారా రైతులు అప్పుల పాలవుతున్నారని బచ్చన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి జావిద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం రైతు సంక్షమమే ధ్యేయంగా రైతుబంధు రూపంలో పెట్టుబడి సాయంగా ఎకరాకు రూ. 5 వేలను అందించి అన్నదాతలను ఆదుకుందని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 7500 ఇస్తానని చెప్పి నమ్మబలికి రైతులని మోసం చేసిందని అన్నారు. రైతుల కష్టాలను గుర్తించి పెట్టుబడి సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు.